DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

లక్ష రూపాయలు గెలవండి!
1. కళ్ళికోట కాలేజీ లాటరీ.
2. సిక్కిం లాటరీ.
టిక్కెట్లు అమ్ము ఆఖరు తేదీ: 12-5-61.
1 టిక్కెట్టు రు. 1-15; 6 టిక్కెట్లు రు. 4-65; 19 టిక్కెట్లు రు. 12/-
ఏజెంట్లకు ప్రిపెయిడ్ టిక్కెట్టు పుస్తకములు అమ్మబడును.
వివరములకు.- ది మోడరన్ న్యూస్ ఏజన్సీ
గవర్నరుపేట — విజయవాడ-2.

స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

101402

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

కళ్ళికోట కాలేజి లాటరీ
(K. C. చారిటీస్ ఫండ్, బరంపురం)
టిక్కట్టు 1 కి రు. 1-00. 3 టిక్కట్లు రు. 2-50. 6 టిక్కట్లు రు. 4-75.
9 టిక్కట్లు రు. 7-00
ముగింపు 31-5-61 కలుపు 11-6-61
ఫస్టుప్రయిజు రు. 1,00,000
ఏజంట్సుకు 19 టిక్కట్లుగల ఫ్రీ పెయిడ్ బుక్కు 1 కి రు 8-00 లకు సప్లయిచేయబడును రిజిస్టరు పోస్టేజి అదనం.
మీ టిక్కట్లకు నేడే M. O. చేయండి.
S. సుబ్బరాయ్య, డిస్ట్రిబ్యూటరు.
మెయిన్ రోడ్డు, కాకినాడ, తూ॥ గో॥ జిల్లా.

సంపుటి: 14 సంచిక: 112 : : హైదరాబాద్, సోమవారము 1-5-1961 4 పేజీలు 7 నయాపైసలు

ఆంధ్రప్రదేశ్ అవసరాలకు సరిపోను ఎరువుల సరఫరా

వంటింటికుందేలుగా మారినషోంబే పరిస్థితి

జస్టిస్ బొంబోకో కుట్రకు గురయ్యాడని కటాంగాలో భయాందోళనలు

ఎలిజబెత్‌విల్లి, ఏప్రిల్ 30

కాంగోలో పటిష్టం కాని శాశ్వతిక సమాఖ్య నేర్పాటు చేయాలను షోంబే ప్రణాళికకు తీవ్ర వ్యతిరేకి అయిన కాంగో విదేశాంగ మంత్రి జస్టిస్ బొంబోకో నిర్వహించినకుట్రకు ప్రెసిడెంట్ మోయిస్ షోంబే గురయ్యాడని నిన్నకటాంగాలో భయాందోళన చెలరేగింది.

కటాంగా అంతరంగిక మంత్రి గాబ్రియేల్ కుమంగో కాక్విల్ హాట్ విల్లిలోనున్న బొంబోకోతో టెలిఫోన్ ద్వారా సంప్రదించగా అతడు రాజకీయ వాయకుల సమావేశంలో పాల్గొనుటకు ప్రెసిడెంట్ షోంబే యిష్టపడుటలేదని కటాంగా అధ్యక్షుడు తన నివాస గృహంలోనే యున్నాడని, ప్రస్తుతం అతనికి కాక్విల్లిని షోంబే విడిచి వెళ్ళుటకు సానుకూలీకరించలేదని ఆయన తెలిపాడట.

ప్రెసిడెంట్ షోంబేను కాంగో సైనికులు స్టాన్లీవిల్లి నుండి తొలుతపోయే తన ప్రమత్తకమునుపర్చిందన్న భయం నిన్న ఇరవై వెలువడిన ఒకప్రకటనలో తొలగించింది. స్టాన్లీవిల్లి బుమంబా అనుకూల వర్గ వాయకుడగు ఆంటోని గిజెంగాను సమర్థించు ముఖ్యనగరం. గిజెంగా ప్రభుత్వాన్ని పెక్కుకమ్యూనిస్టు. తటస్థ రాజ్యాలు కాంగో న్యాయబద్ధప్రభుత్వంగా గుర్తించనవి

బొంబోకో కాంగో సమాఖ్యను గట్టిగా బలపరచు వారిలో నొకడు. ఆయన సమ్మతి లేనిది కాక్విల్ హాట్ విల్లిలో యెట్టి నిర్ణయమూ జరుగదని ఇచట అధికారులు భావిస్తున్నారు. ప్రెసిడెంట్ షోంబేకు త్వరలో విముక్తి లభించే ఆశ కూడా లేదు.

కాక్విల్ హాట్ విల్లి పరిణామాలి విషయంలో బొంబోకోతో జనరల్ మొబుటు యేకీభవిస్తున్నాడో లేదో యింకా విశదం కాలేదు. కాని మొబుటు బుమంబా ప్రతికూల ప్రభుత్వానికి షోంబేను అప్పగించుటకు మాత్రం ఒప్పుకోడని ఒక ఉన్నతాధికారి యిచట అన్నాడు.

ప్రెసిడెంట్ షోంబేను స్టాన్లీవిల్లికి మార్చినదో మరణించిన వానితో సమావేశమేని యిచట పరిశీలకులు భావిస్తున్నారు. వారలా భావించుటకుకారణంబుమంబా హత్యకుపథకారంగా వారు ఆయనను హత్యచేస్తారనుటే.

ఎలిజబెత్‌విల్లిలో బెల్జియం అధికారులు, పోలీస్ దళం అప్రమత్తులై వీధులగుండా తిరుగుచు కాక్విల్ హాట్ విల్లి, లియోపాల్డువిల్లికిచెందిన కాంగో లీయులను పెక్కు మందిని అరెస్టు చేశారు.

నగర సమీప మండలి ఆఫీసుల ప్రాంతాలలో ప్రెసిడెంట్ షోంబే అనుకూలురుఆయనను విముక్తి చేయించుటకు చర్యతీసుకోవాలని కోరుతూ వుంటే ప్రతికూలురు ఆతని ప్రభుత్వాన్నే తొలగించాలంటున్నారు.

రెవిన్యూ శిస్తుల సేకరణ బాధ్యత

కొన్ని ప్రత్యేకసమితులకిచ్చుటకు రాజస్థాన్ ప్రభుత్వ నిర్ణయం

జైపూర్, ఏప్రిల్ 30

అభివృద్ధి కార్యక్రమాలలో తమ విధులను సక్రమంగా నెరవేర్చినందున ఉత్తమమైన వాటిగా ఎన్నుకోబడిన పంచాయత్ సమితులకు రెవిన్యూశిస్తుల వసూలు కార్యక్రమాన్ని అప్పగించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియా నేడిచట రాష్ట్ర సీనియర్ అధికార్ల సదస్సులో చెప్పారు.

ఎన్నుకోబడిన యీ పంచాయత్ సమితులు మంచి అనుభవం గడించుకొన్నందున రెవిన్యూ శిస్తులవసూలు కరణ కార్యాన్ని సమర్థవంతంగా నిర్వహించగలవని, వాటిపాలనని సమ్మతముతో అప్పజెప్పవచ్చని. అవి పనిని సక్రమముగా నిర్వహించినచో యితర సమితులకు కూడ అప్పగించుట జరుగుతుందని, అవిధంగా రెవెన్యూ శిస్తుల సేకరణలో ఒకగొప్ప పరిణామం జరుగగలదని ముఖ్యమంత్రి అన్నారు.

క్యాస్ట్రోకు లెనిన్ శాంతి బహుమతి

మాస్కో, ఏప్రిల్ 30

1960 లెనిన్ శాంతి బహుమతులలో నొకటి క్యూబా ప్రధాని డా॥ ఫిడెలు క్యాస్ట్రోకు బహూకరించినట్లు నేడు సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

తొలిఅర్ధసం॥రానికి 1.56 లక్షలటన్నుల విత్వ కేంద్రనిర్ణయం

గ్రామీణ విశ్వవిద్యాలయ స్థాపనకు శాసనసభ వచ్చే సమావేశములో బిల్లు ప్రతిపాదన

హైదరాబాదు, ఏప్రిల్ 30

వచ్చే జులైతో అంతమయ్యే అర్ధ సంవత్సరానికిగాను ఆంధ్రప్రదేశ్‌కు 1.56 లక్షల రసాయనిక ఎరువులు కేటాయింపబడినవి. ఏప్రిల్, మే నెలలో 78 వేల టన్నుల ఎరువుల కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి విడుదల చేస్తున్నది అని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు వెల్లడిచేశారు.

నేడు ఢిల్లీనుండి తిరిగివచ్చిన రాష్ట్ర కార్మిక వ్యవసాయ శాఖల మంత్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జూన్‌కు 50 వేల టన్నులు జులైకు 28 వేల టన్నులు ఎరువు లభించగలదని తెలిపారు. కేంద్ర ఆహార మంత్రి పాటిల్‌తోను ఆహార వ్యవసాయ మంత్రిశాఖ కార్యదర్శి శంకర్‌తోను రాష్ట్రానికిగల ఎరువుల అవసరాలపై చర్చించామన్నారు వర్తమాన అర్ధ సంవత్సరానికై సాధారణ అవసరాలకుగాను 1.88 లక్షల టన్నులు సాంద్ర వ్యవసాయ పథకానికిగాను 19 వేల టన్నులు ఎరువు లభిస్తుందని అదనముగా మరో 4 వేల టన్నుల ఎరువుగూడా మనకు అలాట్ చేయబడినదని వీరు సూచించారు.

గత సంవత్సరం మన రాష్ట్రానికి లభించిన ఎరువుల కోటా కొద్దని మొత్తం 87 వేల టన్నులే ఇవ్వబడినదని ఈ సంవత్సరం కేంద్రం మనకు చాలినంతగా ఎరువుల ఇస్తున్నదని శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు. ఈ ఎరువుల రవాణాకు రాష్ట్ర ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేస్తున్నదని ఒక ఆఫీసర్‌ను మద్రాసు రేవుకు మరొకర్ని నిందికి పంపినదని ఈ ఏడు ఎరువుల కొరత ఉండలేదని తెలిపారు.

25 వేల టన్నుల బియ్యం

ఆంధ్రప్రదేశ్‌కు 25 వేల టన్నుల దొడ్డు బియ్యాన్ని కేంద్రం ప్రదేశ్‌కు అలాట్ చేసినదని మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోగల 12 వందల చౌక ధాన్యం దుకాణాలకు ఈ బియ్యం సరఫరా చేయబడుతవి. ఈ సంవత్సరం రాష్ట్ర ఆహార పరిస్థితి బాగుగానే ఉన్నదని చౌక ధాన్యపు దుకాణాల ద్వారా బీదలకు ధాన్యం సరఫరా చేయబడగలదని వీరు తెలిపారు.

పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం

పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యాన్ని కల్పించే విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంగూడా త్వరలో ప్రవేశపెట్టబోతున్నది. ఈ స్కీమును ఇప్పటివరకు వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ ఐ. ఎల్. టి. డి. మాత్రమే అమలు పరచాయి. పబ్లిక్ విభాగంలోని కొన్ని పరిశ్రమలలో ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు జరుపగలదని పెద్ద పారిశ్రామికసంస్థల మేనేజిమెంటు వారిని పిలిచి వారితో గూడా ఈ స్కీమును చర్చించడం జరుగుతుందని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు. ఢిల్లీలో వీరు కేంద్ర కార్మిక పలహా సంఘ సమావేశంలో పాల్గొని వచ్చారు. ఆంధ్రలోని 18 బెస్ట్‌సైట్ మిల్లుల్లో 7 వేజ్ బోర్డు సిఫారసుల అమలు పరచాయని మరో రెండు త్వరలో అమలు పరచబోతున్నాయని ఇదేవిధంగా రాష్ట్రంలోని ఐదు సిమెంటు ఫ్యాక్టరీలలో వాగ్లు వేజ్‌బోర్డు సిఫారసుల అమలు పరచాయని వీరు సూచించారు.

రాజేంద్రనగర్‌లో గ్రామీణ విశ్వవిద్యాలయం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ యొక్క వచ్చే సమావేశంలో రాజేంద్రనగర్‌లో గ్రామీణ విశ్వవిద్యాలయ స్థాపనకై శాసనం చేయబడగలదు.

ఆంధ్రలో గ్రామీణ విశ్వవిద్యాలయ స్థాపన ప్రతిపాదనను కేంద్రం సానుభూతితో పరిశీలించగలదని ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ హామీ ఇచ్చినటుల రాష్ట్ర వ్యవసాయమంత్రి తెలిపారు. యునైటెడ్ స్టేట్సు ఇచ్చే సహాయంతో మూడవ ప్రణాళికలో ఇట్టి విశ్వవిద్యాలయాలు ఏర్పరచబడగలవు.

రేయాన్ సిల్కు గుజ్జు ఫ్యాక్టరీ

కేంద్ర పరిశ్రమల మంత్రిచే శంకుస్థాపన

కల్బుర్గి, ఏప్రిల్ 30

పది కోట్ల రూపాయలతో నిర్మించబడే రేయాన్ సిల్కు దారాన్ని తయారు చేసే గుజ్జు కర్మాగారానికి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్ షా శంకుస్థాపన చేశారు. ఇది ప్రయివేటు విభాగములో ప్రవేశించారి పథకాయంతో ఏర్పరచబడుతున్నది. రెండు వంవత్సరాలలోగా దీని నిర్మాణం పూర్తి కాగలదు.

శ్రీ షా దీనికి శంకుస్థాపన చేస్తూ దేశఆర్థికఅభివృద్ధికి పారిశ్రామికీకరణ తీవ్రగతిని సాగాలని. గత ఐదువంవత్సరాలకు ఇప్పటికీ కంటే యంత్రాల ఉత్పత్తి లో మనం అభివృద్ధిని సాధించామని తెలిపారు.

లావోస్ సమస్యా పరిష్కారం

యును సుహృద్భావ కృషికి అభ్యర్థన

రంగూన్, ఏప్రిల్ 30

లావోస్‌లో యుద్ధ విరమణ సాధనకు తన సుహృద్భావాన్ని ఉపయోగించవలసినదిగా బర్మా ప్రధాని యును కోరబడినాడు. నిన్న బర్మా ప్రధానిని యునైటెడ్ స్టేట్సు బ్రిటన్ ఫ్రాన్సుకి రాయబారులు కలసి తమ ప్రభుత్వాల పక్షాన లావోస్‌లో యుద్ధ చర్యల అంతమొందించడానికి కృషి చేయవలసినదిగా బర్మా ప్రధానిని అభ్యర్థించారు. వీరు యును కలిసినప్పుడు బర్మా విదేశాంగ మంత్రి డాక్టర్ ఇమాంగ్ గూడా ఉన్నారు.

బర్మా కమ్యూనిస్టు వైనా స్నేహ సంబంధాల కల్గి ఉన్నందున లావోస్ సమస్యా పరిష్కారానికి ఇతోధికంగా తోడ్పడగలదని పశ్చిమ రాజ్యాలు భావిస్తున్నాయి.

లింగాపూరు గ్రామంలో హత్య

హైదరాబాద్, ఏప్రిల్ 30

జామారెడ్డి తాలూకా లింగాపూర్ గ్రామంలో ఈ నెల 24న 25 సంవత్సరాల యువకుడు హత్య చేయబడినాడు. ఈ హత్యా రహస్యాన్ని పోలీసులు విచారిస్తున్నారు.

ఈ గ్రామానికి ఇద్దరు పురుషులు, ఒక స్త్రీ వచ్చారట వీరు ముగ్గురు అట బొమ్మలు గ్రామంలో అమ్మి, ఒక చెట్టుక్రింద చేరారు. ఆతర్వాత ఏమి జరిగిందో కాని ఆ ముగ్గురిలో ఒకరు హత్య చేయబడి ఉండటం, మిగతా ఇద్దరు పరారవడం జరిగినది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుని ఎన్నిక

వాయిదా పడే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

పార్లమెంటులోని కాంగ్రెసు పక్ష ఉపనాయకుని ఎన్నిక వచ్చే పార్లమెంటు సమావేశం వరకు వాయిదా పడే సూచనలున్నట్లు యిక్కడ వెల్లడయిన వార్తల వల్ల తెలుస్తున్నది.

ఈ విషయంలో తగుచర్యలు తీసుకోడానికి ప్రధాని నెహ్రూకు శుక్రవారంనాడు కాంగ్రెసు పార్టీ పూర్తి అధికారమిచ్చినట్లున్నూ ఆయన త్వరలోనే యీ అంశంపై తమ అభిప్రాయాన్ని పార్టీ కార్యదర్శికి తెలియచేస్తారని తెలుపబడుతున్నది

పార్లమెంటులో కాంగ్రెసు పక్ష ఉపనాయకుని ఎన్నిక వాయిదా పడినందువల్ల ఆయన యీ విషయం ఆలోచించడానికి వీలుకలుగుతుందని భావించబడుతున్నది.

సమితి - కాంగో సైనికుల ఘర్షణ

10 మంది సమితి సైనికులమృతి

ఎలిజబెత్‌విల్లి, ఏప్రిల్ 30

బులూబర్గ్‌నకు 450 కిలో మీటర్ల మేరలోగల ఫ్రాన్స్‌విల్లోలో సమితి ఘానాసైనికులకు కాంగో దళాలకు జరిగిన ఘర్షణ ఫలితంగా నిన్న 10 మంది సమితి సైనికులు మరణించారని ఐక్యరాజ్యసమితి అధికారుల ద్వారా తెలిసింది.

చనిపోయినవారిలో ఘానా దళములో నున్న 7 గురు బ్రిటిష్ సైనికులున్నారట. సమితిసేనకు చెందిన ముగ్గురు స్వీడిష్ సైనికులను కాంగో సైనికులు పట్టుకున్నారనికూడ సమితి వర్గాలు ప్రకటించాయి

కార్మికులకు మే దినోత్సవ సందేశం

హైదరాబాదు, ఏప్రిల్ 30

రాజకీయ పార్టీల బంధాల నుండి కార్మికులు విముక్తమవాలని రాజకీయ పార్టీలు సిద్ధాంతాల ప్రాతిపదికపై కార్మికులు విభజింపబడటంవల్ల వారి సంఘటన శక్తి దెబ్బతిని కార్మిక ప్రయోజనాల రక్షణ కుంటుపడుతున్నదని కామికజనసంఘమానికి ఇది ప్రతిబంధకంగా ఉన్నదని హింద్ మజ్దూర్ సభ అధ్యక్షులు మే దినోత్సవ సందర్భంగాఇచ్చిన సందేశంలో తెలిపారు.

గమనిక

"మే డే" సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపటి పత్రిక వెలువడదని పాఠకులు గమనింపవ ప్రార్థన. గో.వ.మే

ఈ గల సంహారోద్యమం!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

దేశ వ్యాప్తంగా జులై 1 వ తేదీనుండి ఈ గల నిర్మూలన వారం జరుపబడుతుంది. ఈ వారంలో ప్రజలకు ఈగలవల్ల ఆరోగ్యానికి కలిగే ప్రమాదం వివరించవలసిన నిర్మూలన కార్యక్రమంలో సహకారం కొనబడుతుంది.

ఈగలు ఎక్కువఉన్న స్థలాలలో డి. డి. టి. గేమ్‌ఫీల్డ్ చల్లబడుతుంది. ఈ గల వల్ల నేరుగా ఎట్టి వ్యాధి సంక్రమించకున్నా కేరులు, జిగట విరేచనాలు, టైఫాయిడ్, కలరా, ప్లేవులలో క్రిములు, తయ, కండ్లకావులు, ఒక రకమైన పక్షవాతం వ్యాపిస్తుంది. ఏప్రిల్, సెప్టెంబర్ మధ్య కాలంలో ఈగలు ఒకోక్కటి 558972000 చొప్పున సంతానాన్ని కనే శక్తిని కల్గి ఉంటాయి.

దేశ పునర్ నిర్మాణంలో చారిత్రాత్మక పాత్ర వహించాలి

కాంగ్రెస్ వాదులు స్పర్ధలుమాని ఐక్యంగా వ్యవహరించాలని ప్రధాని నెహ్రూ హితవు

లక్నో, ఏప్రిల్ 30

దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన కాంగ్రెస్ భారత పునర్ నిర్మాణ కృషిలోగూడా చారిత్రాత్మకమైన పాత్రను నిర్వహించవలసి ఉన్నదని అభివృద్ధి సాధనలోను దేశాన్ని సుసంపన్నం చేయడంలోను ఐక్యత సంఘటితత్వం ప్రధాన అవశ్యకాలని ప్రధాని నెహ్రూ ఇక్కడ పేర్కొన్నారు.

యు పి శాసనసభ కాంగ్రెస్ పార్టీ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ దేశంలో అక్కడక్కడ మతపాక్షిక శక్తులు తలెత్తుతున్నాయని సంకుచితత్వం పెరుగుతున్నదని వీనిని క్రమబద్ధంగా నిర్మూలించాలని కాంగ్రెస్ వాదులు వీని నిర్మూలనకై కృషిచేయాలని కోరారు. నెహ్రూ ప్రసంగించిన ఈ సమావేశానికి యు పి. లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 880 మంది పన్నెండు మంది ఎం.పి.లు హాజరయినారు దేశం స్వాతంత్ర్యం పొందిన దరిమిలా గణనీయమైన అభివృద్ధిని సాధించామని, అయితే కొన్ని రాష్ట్రాలు అధికంగా అభివృద్ధి పూరించుకోగా కొన్ని వానితో పోల్చి చూచిన వెనుకబడి ఉన్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్‌లు ఒక విధముగా వెనుకబడిన రాష్ట్రాలేనని, అందువల్ల ఇవి ఎక్కువ పట్టుదలతో, శ్రద్ధతో కృషి చేయాలన్నారు. మనకు అంగబలానికి కొదువలేదని, అదే విధంగా అన్నిటిలో పని చేయడానికి సుశిక్షితులైనవారి కొరత ఉన్నదని ప్రధాని అభిప్రాయపడినారు

ప్రధాని నెహ్రూ యీ సమావేశములో పంచవర్ష ప్రణాళికల ప్రస్తావిస్తూ ఇవి ప్రజల అవసరాలకు, కోర్కెలకు అనుగుణంగా ఉండాలని, ప్రపంచం తీవ్రగతిన మారుతున్నదని, భారతదేశం అదే స్థాయిలో అభివృద్ధిని పూరించుకోవాలని అన్నారు. అజ్మీరియాలో జరిగిన తిరుగుబాటును ప్రస్తావిస్తూ అక్కడ ప్రజాస్వామ్య వ్యవస్థ బలీయంగా ఉండబట్టే ప్రభుత్వానికి విజయం చేకూరిందని సూచించారు వీరు. కార్యకర్తలు ప్రజలతో సన్నిహిత సంబంధాల్ని కల్గిఉండాలని, వారి సమస్యల అవగాహన చేసుకొని వాని పరిష్కారానికి తోడ్పడాని సలహా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలోని విభేదాలు ప్రస్తావిస్తూ కాంగ్రెస్ వాదులు స్పర్ధలను, విభేదాలను సరిచేసుకోవాలని, ఒకరి దృక్పథాన్ని మరొకరు అవగాహన చేసుకొని ఐక్యంగా వ్యవహరించాలని, కలసి పని చేయాలని కోరారు.

పాండిత్యం, రాజకీయాలు మూర్తీభవించిన వ్యక్తి నరేంద్రుడు

ఆచార్య నరేంద్రదేవ గ్రంథాలయము నారంభిస్తూ నెహ్రూ ప్రశంస

లక్నో, ఏప్రిల్ 30

గోమతి నదితీరాన మోతీమహాల్‌లో నేటి ఉదయం ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఆచార్య నరేంద్రదేవ గ్రంథాలయమునకు ప్రారంభోత్సవం రిపారు. మోతీలాల్ స్మారక సంఘాధ్వర్యమున ఏర్పాటు చేయబడినయీ గ్రంథాలయంలో రు. 520.50 లక్షల విలువగల 25 వేల గ్రంథములున్నవి.

ఈ సమావేశంలో శ్రీ నెహ్రూ ఆచార్యనరేంద్రదేవ్‌తో కలిసియున్న ఘట్టాలను స్మరిస్తూ ఆయన ఒక గొప్ప పండితుడేకాక రాజకీయవేత్త అని ప్రశంసించారు. శ్రీ నెహ్రూ అహమద్‌నగర్‌లో శ్రీ నరేంద్రదేవ్‌తో 3 సంవత్సరాలు గడిపి సంస్కృతము నేర్చుకున్నారట. మౌలానా ఆజాద్ నుండి ఫారసీభాష కూడ నేర్చుకొన్నట్లు ఆయన చెప్పారు.

ఆచార్య నరేంద్ర దేవ్ దేశమంతటిలో నొక పండితుడు. ఇతరులు అనుసరించదగిన జీవితం ఆయనది. ఆచార్యజీ తన పరిసరాలలో జరుగుచున్న విషయాలను తెలుసుకుంటూ వాటిప్రభావం మానవులపై ఎంతవరకుపడుతుందోగమనిస్తూండే వారని, ఆయన పాండిత్యము, రాజకీయాలు మూర్తీభవించినవ్యక్తి అని శ్రీ నెహ్రూ అన్నారు.

మారుచున్నప్రపంచమును మనము గమనిస్తూ తదనుగుణంగా నడచుకోవాలని, లేకున్న వెనకపడి పోతామని శ్రీ నెహ్రూ సభికులకుచెప్పారు.

ఆర్. టి. సి. బస్సులో శవం!

హైదరాబాద్, ఏప్రిల్ 30

ఖమ్మం, హనుమకొండలమధ్య నడచే ఆర్. టి. సి. బస్సులో ఈనెల 26న ఒక శవం బయలు పడటం ఆ ప్రాంతంలో ఆశ్చర్యాన్ని, ఆందోళనను కలిగిస్తున్నది.

ఏప్రిల్ 26వ తేదీన ఖమ్మం నుండి ఆర్. టి. సి. బస్సు యథాప్రకారం బయలుదేరింది. బస్సు ప్రయాణిస్తుండగా మధ్యలో చూడగా ఒక ప్రయాణికుడు చనిపోయి ఉన్నాడు. అతని చేతికి బంగారు ఉంగరం, జేబులో రు. 102 నగదు ఉన్నాయి. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో పౌర కాంగ్రెసుకు అఖండవిజయం

(మా విలేఖరి)

గద్వాల, ఏప్రిల్ 30

ఈనెల 26వ తేదీనాడుగద్వాలలో జరిగిన మునిసిపల్ కమిటీ ఎన్నికలలో పౌర కాంగ్రెస్ పక్షాన బరిలోనుగుర్తుతో 17 సీట్లకు నిలిచిన అభ్యర్థులలో 15 గురు అభ్యర్థులను సైకిల్ పార్టీ అభ్యర్థులు గెలుచుకున్నారు.

ఈదిగ్విజయ సందర్భంలో 27 వ తేదీ గురువారం సాయంత్రం 8 గంటలకు నగర గర్భంలోని తేరు మైదానములో అభివందనములు ప్రజలకు తెల్పుటకుగాను బహిరంగసభ ఏర్పాటు చేయబడినది.

మొదట శ్రీ సత్యారెడ్డి అభ్యర్థులను పరిచయము, దర్శనమూ చేయించారు శ్రీ బి కృష్ణమూర్తి, ఎక్కిలిగారు కృతజ్ఞతలర్పిస్తూ యీవిజయము తమకు సంతోషకారకము కానని ప్రజలు పెట్టిన భారం మోయుటకారంభదిన మంటూ యీ గెలుపు ప్రజల గెలుపు అన్నారు. శ్రీ రాజా కృష్ణరాంభూపాలుగారు మాట్లాడుతూ తాము మునిసిపల్ అభ్యర్థికాకున్నా మోగ్యులైనవారు గెలిచినందుకూ ప్రజలు గెలిపించినందుకూ తమ గెలుపుగా భావించి సంతోషపడుతున్నామన్నారు. సంస్థాన హాయాంలోపబ్లిక్ పార్కుగా వుండిన తమ నివాసం లింగంపాలిపోట సమీపమందలి విశాల బహిరంగ ప్రదేశాన్ని యీసుసమయములో మునిసిపాలిటీకి ఉచితంగా అర్పిస్తున్నామన్నారు కోటలోపోయే మార్గములో లోతైనదిలమై కొన్నిబురుజు ప్రదేశాలు నూదానంచేస్తున్నామని ప్రకటించారు.

శ్రీ సత్యారెడ్డి మాట్లాడుతూ తమ వర్గంవారందరినీ గెలిపించినందుకు ప్రజలకూ పార్కుకై తమ భూమిని ఉచితంగా ఇచ్చి ప్రకటించిన శ్రీ కృష్ణరాంభూపాలగారలకూ కృతజ్ఞతలర్పిస్తూ ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానాలను ప్రమాణ పూర్వకంగా అమలుచేయగలమంటూ బాటిజయానికినీ ప్రజలిలాగే సానుభూతి సహకారాలు అర్పించాలని అభ్యర్థించారు. ప్రకాశరెడ్డి మరికొందరు సభ్యులూ మట్లాడినారు.

ఇట్టి పరిస్థితులలో కాంగోఅంతటా అంతర్విప్లవము చెలరేగుభయముందని ప్రభుత్వం ప్రకటించింది. కాక్విల్ హాట్ విల్లిలో తలెత్తిన పరిస్థితులను అమెరికా యితర పాశ్చాత్య దేశాలు లిపించుకొని అదుపులో పెట్టాలనికూడ ఆ ప్రకటనలో యుంది. ఈ ప్రకటనా నివేదిక దౌత్యవర్గాలకు, ఐక్యరాజ్యసమితికి అందజేయబడింది.

గోవధ నిషేధ శాసనాన్ని రూపొందించడంలో జాగు

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై విమర్శ

హైదరాబాదు, ఏప్రిల్ 30

గోహత్యా నిరోధ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని నేడు గోహత్యా నిరోధ సమితి తీవ్రంగా విమర్శించింది. ప్రతి ఆంధ్రుడు ఈ ఛాలెంజిని ఎదుర్కోవాలని ప్రకటించి కోఠిలో ఈ సమ్మేళనం జరిపిన సభలో వక్తలు కోరారు.

దీనికి వీరేశలింగంగుప్త అధ్యక్షత వహించారు. అఖిలభారత గోహత్యా నిరోధ సమితి కార్యదర్శి లాలా హరదేవ్ సహాయ్ రామ్‌రఖి లక్ష్మీనారాయణశర్మ మేయర్ వేదప్రకాశ్ దుసాజ్ డి. ఎస్. పి. రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం గోహత్యా నిషేధ శాసనాన్ని ఇంతకాలంనుండి చేయకజాగుచేస్తుండటాన్ని ఆక్షేపించారు.

మేయర్ వేదప్రకాశ్ దుసాజ్ కొన్ని రాష్ట్రాలలో గోవధని నిషేధ శాసనం చేయబడిందని, మన రాష్ట్రములో ప్రభుత్వం ఇట్టి శాసనాన్ని చేయడంలో ఆలస్యం జరుగడానికి ఏవైనా కారణాలున్నప్పటికీ "గో" ప్రేమికులు వానిని వధశాలలకు అమ్మబడకుండా తగు ఉద్యమాన్ని ప్రారంభించాలని, గోవుల కొని పోషించాలని సలహా ఇచ్చారు. ఆంధ్రలో ఏటా 2 లక్షల టన్నుల ఎద్దులు, ఆవుల మాంసం విక్రయించబడుతున్నదని, ఈ మేరకు ఎద్దులు, ఆవులు వధింపబడుతున్నాయని, గోవధ నిషేధ శాసనాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేయడంలేనందున వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయరాదంటూ యీ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదింపబడినది.

వివాహములకొనుగోలుకు
"ఫ్యాషన్స్" మీకు మరుపురాదు
జెనారెస్, కాటన్, సిల్కు మరియు టిస్యూ చీరెలలో
సరికొత్త రకములు.
ఫ్యాషన్స్
పార్కు లేన్
(A. A) సికింద్రాబాద్ - ఫోన్: 6258.

ప్రత్యేకించి వివాహములకు శుభ కార్యములకు
జరీచీరలు, తారుబన, జంగుల, టిస్యూ చీరెలు
రూ॥ 100 మొదలు, 500 వరకు
తగిన బ్లౌజులు రూ॥ 10 నుంచి 60 వరకు
అన్నిరకముల, పట్టు, సిల్కు, నూలు, చీరెలు లభించును
యెల్లప్పుడు రాగలరని విజ్ఞప్తి
NN నీలకంఠం సర్సిములు
సిల్కు చీరెల బట్టల దుకాణం
నుంగంబాకం రోడ్డు, హైదరాబాద్

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం

మే నెల కార్యక్రమాలు

హైదరాబాదు, ఏప్రిల్ 30

రవీంద్రనాథ్ టాగూర్ "ప్రేమ భావన" అన్న విషయంపై ప్రసంగం, టాగూరును కీర్తిస్తూ ప్రముఖ ఆంధ్ర కవుల పద్యాలతో "నివేదన" అన్న శీర్షికగల కార్యక్రమం ఆహూతుల సమక్షంలో హిందూస్థానీ సంగీత కచ్చేరి, "ప్రజా బాహుళ్య ప్రబోధక సాధనాలలో కళ యొక్క పాత్ర" అన్న విషయంపై ఆంగ్ల ప్రసంగము ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం మే నెలలో ప్రసారంచేసే కార్యక్రమాలలో ముఖ్యమైనవి.

మే 2 వ తేదీ రాత్రి 7-30 గంటలకు టాగూర్ "ప్రేమ భావన" అన్న విషయంపై శ్రీ అడపా రామకృష్ణగారువుగారు తెలుగులో ప్రసంగిస్తారు. మే 7 వ తేదీ ఉదయము 9-30 గంటలకు "నివేదన" అన్న కార్యక్రమము ప్రసార మవుతుంది. ప్రముఖ ఆంధ్రకవులు టాగూరును కీర్తిస్తూ పద్యాలు గానం చేస్తారు, మే 8 వ తేదీ రాత్రి 7-30 గంటలకు కర్ణాటక సంగీత కచ్చేరి, శ్రీ అంకయ్య (గాత్రం), ప్రక్క వాద్యాలు: శ్రీ వేణి శ్రీ రామశర్మ, వయొలిన్, శ్రీ పుచ్చా సుబ్బారావు మృదంగం. మే 10 వ తేదీ ఉదయం 8-45 గంటలకు "రవీంద్రుని ప్రతిభా వైభవ్యం" అన్న విషయంపై గోష్ఠి. మే 11 వ తేదీ రాత్రి 7-30 గంటలకు "నేను మాత్రం చేయలేనా సొంత వైద్యం" అన్న విషయంపై శ్రీ పి. వి. రామచంద్రమూర్తి ప్రసంగం. మే 17 వ తేదీ రాత్రి 8 గంటలకు "శోభనమాలి" సంగీత చిత్రం. రచన, నిర్మాణం, రజని. మే 17 వ తేదీ రాత్రి 7-45 గంటలకు "ఆంధ్రలో పారిశ్రామికాభివృద్ధి" ని గురించి శ్రీ టి. సూర్యనారాయణరావుగారి తెలుగు ప్రసంగము. మే 19 వ తేదీ రాత్రి 9-30 గంటలకు ఉషశ్రీ రచించిన "కొత్త దారి" అన్న నాటకం.

మే 20వ తేదీ రాత్రి 8 గంటలకు "ప్రజా బాహుళ్యప్రబోధక సాధనాలలో కళ పాత్ర" అన్న విషయంపై శ్రీ అనిల్ రాయ్ చౌదరి ఆంగ్ల ప్రసంగము. మే 21 వ తేదీ రాత్రి 9-45 గంటలకు ఆహూతుల సమక్షములో శ్రీ మల్లిఖార్జున మన్సూర్ హిందూస్తానీ సంగీత కచ్చేరి. మే 23 వ తేదీ రాత్రి 7-30 గంటలకు శ్రీ ఎస్. వినాకపాడి కర్ణాటక సంగీత కచ్చేరి. పక్కవాద్యాలు: శ్రీ మారెళ్ళ కేశవరావు వయొలిన్, శ్రీ వి. ఎస్. లక్ష్మీనారాయణ్, మృదంగం. మే 26 రాత్రి 9.15 గంటలకు "నాయనుడు గారి దినచర్య" ను గురించి శ్రీ డి. వి. కృష్ణశాస్త్రి తెలుగు ప్రసంగం. మే 27 వ తేదీ రాత్రి 9-15 గంటలకు "పెళ్లాం దెయ్యం" అన్న నాటిక. రచన ఎన్. ఇందిరాదేవి.

ఆత్మకూరు పంచాయత్ సమితి

కర్నూలు, ఏప్రిల్ 30

కర్నూలు జిల్లా ఆత్మకూరు పంచాయతీ సమితి కో-ఆప్షన్ ఎన్నికల్లో శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి (జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు) బలపరచిన శ్రీ చెంచిరెడ్డి వర్గము శ్రీ ఎ. వెంగళరెడ్డి (ఎం.ఎల్.సి) పై ఐదుట్ల తేడాతో నిన్నటిరోజున గెలుపొందారు.

గత రెండు మాసాలనుండి ఈ సమితి ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. ఈ సమితిలో 37 మంది సభ్యులుగలరు. శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి శ్రీ చెంచిరెడ్డిని; శ్రీ ఎ. వెంగళరెడ్డిని కొందరి కాంగ్రెసు వారితో పాటు కమ్యూనిస్టులు బలపరిచినారు. శ్రీ చెంచిరెడ్డి యిదివరలో నాన్ క్లాకు తరపున జిల్లా పరిషత్తు సభ్యుడుగా వుండేవారు. కడకు ఈ పోటీ తీవ్రంగా ఏర్పడింది. ఇద్దరికి 16 మంది సభ్యులు సమానముగా వున్నారు. అయితే ఐదుమంది సభ్యులు శ్రీయుతులు అక్కిరాజు, యం. చంద్రశేఖర రెడ్డి, గోపాలకృష్ణయ్య, మద్దూరు వెంకటరెడ్డి, కురుకుంద నారాయణ శెట్టి వీరు ఇరుపక్షాలకు అతీతంగా వుండి వున్నారు. శ్రీ యన్. కె. లింగం (ఎం. ఎల్. ఎ) తన సాయశక్తుల శ్రీ ఎ. వెంగళరెడ్డికి కృషిచేసినప్పటికి తన కోరిక ఫలించలేదు. ప్రారంభంలో పాపం శ్రీ యన్. కె. లింగం శ్రీమతి యన్. కె. దేవమ్మ కూడా కో-ఆప్షన్ సభ్యులుగా నామినేషన్ వేసి ఉపసంహరించుకొన్నారు.

తర్వాత క్రింది సభ్యులను కో-ఆప్షన్ చేసుకొన్నారు. శ్రీయుతులు నబీసాహెబ్ (ఆత్మకూరు) రఘుస్వామి రెడ్డి (వేల్పనూరు) రత్నస్వామి (దుద్యాల) పసురత్నం (దుద్యాల) శ్రీమతి చంద్రశేఖరరెడ్డి (బోయిరేవుల) శ్రీమతి గొల్ల సుబ్బమ్మ (కరివేన), ఈ పంచర్యంలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య; జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య (ఎం పి.) శ్రీ వై. మహానందిరెడ్డి కలసి శ్రీ చెంచిరెడ్డి గెలుపును సామరస్యంగా చేయగల్గినారు. (మా వి.)

అస్పృశ్యతా నిర్మూలనా చట్టం

కట్టుదిట్టంగా అమలు జరపాలని సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

అస్పృశ్యతా నిర్మూలన చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు జరపాలని అన్ని రాష్ట్రాలలోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ కోరాలని హరిజన సంక్షేమ కేంద్ర సలహామండలి ఇక్కడ సమావేశమై సిఫార్సు చేసింది. దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి వయొలెట్ అల్వా యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సలహా మండలిలో జరిగిన చర్చల ఫలితంగా ప్రభుత్వం తీసుకుంటున్న మరో చర్య ఏమిటంటే ప్రభుత్వ కార్యాలయాలలో విచక్షణ చూపుతున్నారని నిరూపించబడిన వ్యక్తులు కఠినంగా శిక్షింపబడతారని ఉద్యోగులను హెచ్చరించడం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీచేయబడుతున్నాయి. ఈ విషయంలో మనం చాలా కఠినంగా వ్యవహరించాలి అన్నారు శ్రీమతి అల్వా.

హరిజనులు కాని వారికి హరిజన సంక్షేమ కృషి అప్పగించాలంటూ ఒక సభ్యుడు చేసిన సూచన అందరికీ అంగీకార యోగ్యం కాలేదు. కులంతోగానీ, మతంతోగానీ ప్రమేయం లేదనీ ప్రభుత్వానికి కావలసింది నీతి, నిజాయితీగల కార్యకర్తలనీ శ్రీమతి అల్వా ఉద్ఘాటించారు.

షెడ్యూల్డు కులాల విద్యార్థులకు వసతి గృహాల నిర్మాణానికి కేంద్ర సహాయం చేయాలనీ ఐ.ఎ.ఎస్. పరీక్షకు హాజరయ్యే హరిజన అభ్యర్థులకు మరికొన్ని బోధనా తరగతులు నిర్వహించాలనీ యీ సమావేశంలో రెండు సూచనలు వచ్చాయి. ప్రభుత్వము యీ రెండవ సూచనను అంగీకరించింది. ప్రస్తుతం అలహాబాదులో ఇట్టి ఒకబోధనా కేంద్రం పనిచేస్తోంది. త్వరలోనే ఒకటి, రెండు కేంద్రాలు ఏర్పడవచ్చు. వసతి గృహాల నిర్మాణము రాష్ట్రాలు చూసుకోవలసిన విషయమని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయం.

ఈ సమావేశం ప్రారంభం కావడానికి ముందు సభ్యులు స్వర్గీయ గోవింద వల్లభ పంత్ స్మారకార్థం ఒక నిముషం మౌనం పాటించారు.

విజయపురిలో 144వ సెక్షన్

కార్మికుల కొట్లాటలో 10మందికి గాయాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 30

నాగార్జునసాగర్ డాం ప్రదేశమైన విజయపురిలో మొన్న సాయంత్రం విశాఖపట్నం నుండి వచ్చిన కార్మికులు, పాలమూరు నుండి వెళ్ళిన కార్మికులు యిరువర్గాలై ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకోగా 10 మంది గాయపడ్డారు. ఈ సంఘటన విమ్మట 144 సెక్షన్ విధించబడింది.

ఈ కార్మికవర్గాలు ఉదయం నుంచి పోరాటానికి సిద్ధపడి రాళ్లు రువ్వుకొనడం సాగించారు. డాంవద్ద పని చేస్తున్న ఇతరులు పారిపోయారు. మధ్యాహ్నానికి పోలీసు బలగం వెళ్ళి పరిస్థితిని అదుపులోకి తెచ్చింది.

కార్మిక కాలనీల్లో పోలీసు గస్తీ ఏర్పాటైంది.

గుండెపోటుతో గుంటూరు రైల్వే పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ మృతి

హైద్రాబాదు, ఏప్రిల్ 30

గుంటూరు రైల్వే పోలీసు విభాగానికి చెందిన శ్రీ కోటయ్య (50) అను సబ్ ఇన్‌స్పెక్టరు నిన్న రాత్రిగుండెపోటుతో ఆకస్మాత్తుగా చిలకలగూడాలోని తను బంధువులఇంట మరణించాడు. రాత్రి 8 గంటలకు భుజించి పడుకున్న శ్రీ కోటయ్య రాత్రి 11-30 లకు లేచి నీరుత్రాగి గుండెపోటుగా ఉందన్నారు. చికిత్సకై ఆసుపత్రికి చేర్చేలోపే ఆయన చనిపోయాడు.

చిలకలగూడాలోనే ఒక బొగ్గు లారీమీద కూర్చొని ప్రయాణం చేస్తున్న ముకుంద (50) అను నాతడు లారీనుండి పడిపోయి మొన్న చనిపోయాడు.

పేరెంట్స్ డే

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 30

ఎల్లారెడ్డి తాలూకా జూనియర్ బేసిక్ స్కూల్ పేరెంట్సు డే యీ నెల 22 వ తేదీ సాయంత్రం శ్రీ పల్లారెడ్డి (బి.డి.ఓ) అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాంస్వామి శ్రీయుతులు కె. బలరాం, గంటరెడ్డి యీ ఉత్సవ ప్రాముఖ్యతను గురించి ఉపన్యసించారు. కార్యక్రమ అధ్యక్షులు ప్రసంగించిన తరువాత తహసీల్దార్ శ్రీ యాకూబ్ అలీ పిల్లలకు బహుమతి ప్రదానం చేశారు. శ్రీ కె. బలరాం వందన సమర్పణ చేశారు.

దేశమంతటా వారంరోజుల్లో జనరల్ ఎన్నికల నిర్వహణ

ముఖ్య ఎన్నికల అధికారుల సదస్సులో పరిశీలన

నైనీతాల్, ఏప్రిల్ 30

రానున్న జనరల్ ఎన్నికల నిర్వహణ విషయమై నిన్నయిచట ముఖ్య ఎన్నికల అధికారుల సదస్సులో చర్చ జరిగింది. దేశమంతటా ఎన్నికలను ఒకేరోజు ప్రారంభించి ఒకవారం రోజుల్లో పూర్తిచేయాలను సూచన వివరంగా పరిశీలింపబడింది. 7 రాష్ట్రాలకు చెందిన అధికారులు పోలీసు, ప్రయాణసౌకర్యాల యిబ్బందులను దృష్ట్యా వారమంతా పోల్ జరుగాలని తమ రాష్ట్రాలలో రోజు విడిచి రోజు పోల్ ఏర్పాటుచేయాలనిసూచించారు. 5 రాష్ట్రాలలో రోజువిడిచిరోజు 3 రోజులలో ఎన్నికలు పూర్తిచేయుట ఆచరణీయమని యీ సమావేశం అభిప్రాయపడింది.

పార్లమెంట్, రాష్ట్రశాసనసభలకు ఒకేపర్యాయం పోల్ నిర్వహించాలని కూడ యీ సమావేశం పరిశీలించింది. రెండేసి బ్యాలెట్ పత్రాలుకూడ ఒకే పర్యాయం యివ్వాలని అభిప్రాయం వెలిబుచ్చబడింది. అయితే ఓటర్లు వాటిని ఒకేపెట్టెలో వేసే అవకాశం లేకపోలేదు. ఒరిస్సా ఎన్నికలలో భక్తార్‌పూర్ నియోజకవర్గంలో యీ పద్ధతి ప్రయోగపూర్వకంగా అమలుపరచి సత్ఫలితాలనిచ్చినచో ఒరిస్సా ఎన్నికలతర్వాత తుదినిర్ణయం తీసుకుంటారట.

బ్యాలెట్ పత్రాల ముద్రణ, కొన్ని వెనకబడినప్రాంతాలలో పాతపద్ధతినే అమలుపరచుట, ఓట్లలెక్కింపు ఎన్నికల ఫలితాలను జాప్యంలేకుండా ప్రకటించుట అను విషయాలపైగూడ నిన్న చర్చజరిగింది. సోమవారంతో యీసదస్సు అంతమవుతుంది.

సీ్రలావోసేతో దౌత్యసంబంధాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

పశ్చిమఆఫ్రికాలో బ్రిటిషు వలస అయిన సీ్రలాబ్రిటన్ 1961 ఏప్రిల్ 27వ తేదీన స్వాతంత్ర్యాన్ని పొందింది దాని రాజధాని అయిన ఫ్రీటౌన్‌లో 1961 ఏప్రిల్ 24నుంచి30వ తేదీవరకూ జరిగే స్వాతంత్ర్యదినోత్సవాలలో పాల్గొనడానికి భారతప్రభుత్వంఅంగీకరించింది. భారతప్రభుత్వ ప్రతినిధిగా ఆఉత్సవాలలో పాల్గొనడానికి ఘనాలో భారత హైకమిషనరు శ్రీ ఖుబ్‌చంద్ అక్కడికి వెళ్ళారు. భారత ప్రభుత్వం సీ్రలాబిటన్ ప్రభుత్వాన్ని పరిగణించింది. దాని ప్రధానమంత్రికి భారతప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ యీక్రింది అభినందన సందేశం పంపారు:

సీ్రలాబిటన్ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో భారతప్రభుత్వంలోని నా సహచరులతరపునా, నాతరపునా హార్దికమైన శుభాకాంక్షలు తెలుపుతూ మీరూ మీప్రజలూ సకల ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుతున్నాను.

సీ్రలావోస్‌కు స్వాతంత్ర్యం రాగానే కామన్వెల్తులో సభ్యత్వం ఇవ్వాలని 1961మార్చిలో లండనులో జరిగిన కామన్వెల్తుదేశాల ప్రధాన మంత్రుల సమావేశం నిర్ణయించింది.

భారతప్రభుత్వం సీ్రలావోస్‌తో దౌత్యసంబంధాలు నెలకొల్పడానికి నిర్ణయించి ఘనాలోని హైకమీషనరు శ్రీ ఖుబ్‌చంద్ ఆదేశంలోకూడా భారతకమీషనరుగానియమించడానికి నిర్ణయించింది.

జాతీయ క్రీడాసంస్థకు కొత్త డైరెక్టర్

లెఫ్టినెంట్ జనరలు సంత్‌సింగ్ నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

పాటియాలలోనిజాతీయక్రీడాసంస్థ గవర్నర్లబోర్డు, సంస్థ డైరెక్టరుగా రాజీనామా ఇచ్చిన శ్రీ ఎమ్. కె. కౌల్ స్థానే మాజీ తూర్పుమండల సేనాని లెఫ్టినెంట్ జనరల్ సంత్‌సింగ్‌ను నియమించింది.

సైనికశాఖ క్రీడా కార్యకలాపాలతో లెఫ్టినెంట్ జనరల్ సంత్‌సింగ్‌కు సన్నిహితసంబంధంవుంది. ఆయన కొంతకాలం సైనికశాఖ క్రీడల కంట్రోలు బోర్డుకు అధ్యక్షులుగా కూడా పనిచేశారు. ఆయన యీ జూన్‌లో డైరెక్టరు పదవిని స్వీకరించగలరని తెలుస్తున్నది.

మరిపెడలో చోరీ

మానుకోట, ఏప్రిల్ 30

కొందరు గుర్తుతెలియని వ్యక్తులు యీ నెల 24 వ తేదీరాత్రి యిక్కడకు 32 కి.మీ. దూరంలోవున్న మరిపెడ గ్రామానికి చెందిన యం. అగయ్య యింటి గోడకు కన్నంవేసి రూ. 123 లు విలువ కలిగిన సొత్తును దొంగిలించారు.

మహబూబాబాదు పోలీసు ఉద్యోగులు యీ దొంగతనము కేసును రిజిస్టరుచేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

మోతీలాలు నెహ్రూ

—వాణీకుమార్

భారతదేశ చరిత్రలో 1861 సంవత్సరం మహామహిమాన్వితమైనది. ఆ సంవత్సరం ఒకేనెలలో ఒక్క రోజు తేడాతో ఇద్దరు మహాపురుషులుజన్మించారు, ఒకరు భారత సంస్కృతికీ ఆత్మకూ భాష్యకారుడైన మహాకవి శ్రీరవీంద్రనాథ ఠాకూరు. మరొకరు మహా పురుషుడు, అఖండ ప్రజ్ఞాధి అయిన శ్రీ మోతీలాలు నెహ్రూ. ఈయన ప్రపంచంలోని ఏడు అద్భుతములలో ఒక దానికి-తాజమహాలుకు తావలమైన ఆగ్రానగరంలో 1861 మే 6 వ తేదీన జన్మించాడు.

మహా పురుషుల అవతరణ మూడు విధములని ప్రాజ్ఞులు చెబుతారు. ఒకరు పుట్టుకతోనే గొప్పవారు. మరొకరు స్వశక్తితో గొప్పతనమును సంపాదించుకొనువారు. ఇంకొకరికి గొప్పతనం ఎక్కడినుంచో వచ్చినపడి అదృష్టవంతులై మహా పురుషులుగా చెలామణీ అవుతారు. ఈ మూడింటిలో మోతీలాలునెహ్రూకు మొదటి రెండు సూక్తులు వర్తిస్తాయి. ఆయన పుట్టుకతోనే గొప్పవాడు. ఆయన తండ్రి పండిత గంగాధర నెహ్రూ 1857 సిపాయీల తిరుగు బాటుకు పూర్వం ఢిల్లీ పట్టణానికి కొత్వాలుగా వుండేవాడు. వీరి వంశపూర్వీకుడు పండిత రాజకౌల్. సంస్కృత పారసీక భాషలలో గొప్ప పండితుడు. ఆయన ఫరుఖ్‌సైర్ చక్రవర్తి ఆహ్వానంపై కాశ్మీర్ నుండి 1716లో ఢిల్లీవచ్చి అచ్చట స్థిరనివాస మేర్పరచుకున్నారు. ఇట్లా మోతీలాలు గొప్ప వంశమునకు చెందినవాడే అయినా, జనన కాలమందు మాత్రం ఆయన అదృష్టవంతుడు కాడు. ఆయనపుట్టుటకు మూడు నెలలముందే తండ్రి కాలధర్మం చెందాడు. అంతట తన రెండవ అన్నగారైన పండిత నందలాలు నెహ్రూ యింట పెరిగి పెద్దవాడయ్యాడు. మొదట మహమ్మదీయ పాఠశాలలో అరబ్బీ ఫారసీ భాషలు అభ్యసించి, ఆపిమ్మట కాన్పూరు ఉన్నత పాఠశాల నుండి మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై అలహాబాదు మూయిర్ సెంట్రల్ కళాశాలలో చేరాడు. కాని కళాశాలవిద్య ఆయన కబ్బలేదు. పట్టభద్రుడు కాలేకపోయాడు. చివరకు యే వృత్తి చేపట్టడమా అన్న సమస్య నెదుర్కొని తనను పోషిస్తున్న అన్నగారిస్వతంత్రవృత్తినే అవలంబించ వలెనని కృతనిశ్చయుడయ్యాడు. హైకోర్టు వకీలు పరీక్షకు కూర్చొని ప్రథమ శ్రేణిలో ప్రథముడుగా నెగ్గి స్వర్ణపతకం పొందాడు. మొదటి భార్య చనిపోగా, స్వరూపరాణీ దేవిని వివాహ మాడాడు. ఆమెకు ఒక కుమారుడు - జవహర్‌లాలు, ఇద్దరు కుమార్తెలు విజయలక్ష్మి-కృష్ణ- కలిగారు.

మోతీలాలు మొదట కాన్పూరులో, ఆ తరువాత అలహాబాదులో న్యాయవాద వృత్తి నారంభించాడు. ఇంతలో అన్నగారు చనిపోయారు. అంత పెద్ద కుటుంబాన్ని పోషించవలసిన భారం ఆయన భుజస్కంధములపై పడింది. ధైర్యంచేసి ఆభారం వహించాడు. తన వృత్తిలో రాణించవలెనని అహోరాత్రములు కృషి చేశాడు. దైవం అనుకూలించింది ఆయన పట్టుదలలో బంగారమైంది కేసులను గెలిపించడంలోఆయన తెలివితేటలు, చాకచక్యము, విషయ పరిజ్ఞానము వాదనా కౌశలము తెలుసుకొన్న వాది ప్రతివాదులు ఆయన కోసమే వచ్చేవారు. అచిర కాలంలోనే భారత దేశంలో ప్రముఖ న్యాయవాదిఅన్న పేరు ఆయనకు కలిగింది. హైకోర్టువారు ఆయనను అడ్వొకేటుగా పరిగణించారు. హైకోర్టు న్యాయవాదుల సంఘానికి ఆయనను అధ్యక్షునిగా ఎన్నుకొనారు. ఒకమారు ఒక వ్యక్తిపై యేడు నేరములు ఆరోపింపబడ్డవి. నేరస్థుని తరపున మోతీలాలు వాదించాడు. నిందితుడు నిర్దోషి అని న్యాయస్థానం వారు తీర్పు చెప్పారు. ప్రివీ కౌన్సిలు దాకా వెళ్ళిన లఖన్‌రాజ్ కేసులో "సెర్చిలైట్" పత్రిక కోర్టు ధిక్కరణ నేరంలో, సర్ హకుంచంద్ న్యాయమూర్తులలో, రాణీకిశోరీదాదాలో, దర్భంగా మహారాజా సర్ రామేశ్వర సింగ్ సివిలు కేసులలో మోతీలాలు ప్రదర్శించిన ప్రతిభాసామర్థ్యములు భారత దేశ న్యాయశాస్త్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోగలవు. సర్ తేజ్ బహద్దూర్ సప్రూ అంతటి న్యాయ శాస్త్రవేత్త మోతీలాలు నెహ్రూ ప్రతిభకు జోహార్లు అర్పిస్తూ రాజ్యాంగ విషయాలలో ఆయన సర్విష్ట అని వ్రాశారు. ఇక ఆంగ్లేయ న్యాయమూర్తుల సంగతి చెప్పనక్కరలేదు. మోతీలాలు కేసు నాదించడానికి వస్తున్నాడంటే వారు సర్వసన్నద్ధులై వచ్చి, ఆయన వెలికి తీసిన వాస్తవాంశములకు, చూపెట్టిన సూక్ష్మాంశములకు అచ్చెరువొందుతూ ప్రశంసాదృశమైన ఆయన వాగ్ధోరణికి ముగ్ధులై వ్యతిరేకాంశము లేవీ లభించక చివరకు అయనపక్షం వైపే తీర్పు వ్రాసి లేచెడివారు.

న్యాయవాదిగా అఖండ యశస్సు వార్జించి, లక్షలు సంపాదిస్తూ అలహాబాదు "ఆనందభవన్"లో మహారాజ జీవితం గడుపుతూ దేశ విదేశ ప్రముఖులకు వారు ఊహించ నటువంటి అతిథి సత్కారములుచేస్తూ ఆంగ్లేయాధికారులు సైతము ఆ మహా ప్రాసాదంలో ఒక్క విందులో పాల్గొనే అవకాశం లభిస్తే చాలని అనుకునేట్లు చేస్తూ ఆగర్భ శ్రీమంతుడనీ, అనన్య భోగజీవి అనీ పేరుతెచ్చుకున్న మోతీలాలు లక్షలు తెచ్చే న్యాయ వాద వృత్తిని త్యజించి భారత స్వాతంత్ర్యోద్యమంలో అడుగుపెట్టడము మన దేశ చరిత్రలో మహత్తర సంఘటన. తనకొడుకు జవహర్‌లాలు రౌలట్ చట్టానికి వ్యతిరేకముగా ఆరంభమైన సత్యాగ్రహంలో పాల్గొంటే గాంధీజీని ఆహ్వానించి "మా వాడిని శాంతింపజేయండి" అని అడిగిన మోతీలాలు చివరకు తానే జాతీయ మహోద్యమములో ప్రముఖుడై నాడు. 1892 లో అలహాబాదులో కాంగ్రెసు మహాసభ జరిగినపుడు ఆహ్వాన సంఘమునకు పెద్దగా వున్నాడు. 1907లో అలహాబాదులో జరిగిన సంయుక్త రాష్ట్రముల రాజకీయ మహాసభకు అధ్యక్షుడయ్యాడు. "లీడర్" పత్రికను ప్రారంభించాడు. 1909 నుండి 1919 వరకు సంయుక్త రాష్ట్రముల శాసనసభలో సభ్యుడుగా వున్నాడు. ఆ సభ్యత్వకాలములోనే శాసనసభలో ప్రభుత్వ విధానమునకు అమ్మతి సూచకముగా ప్రతిపక్ష సభ్యులు సభనుండినిష్క్రమించే సంప్రదాయమును ఆయనే నెలకొల్పాడు. 1914లో అలహాబాదు మునిసిపల్ బోర్డు సభ్యుడై మూడేండ్లు అమునిసిపాలిటీ అధిపతిగా పనిచేశాడు.

దేశ రాజకీయములలో సంచలనం బయలుదేరింది. శ్రీమతి అనిబిసెంటు హోంరూలు లీగు స్థాపించింది. మోతీలాల్ అందులో ప్రముఖ సభ్యుడై మౌలానా మహమ్మదలీ మున్నగువారితో కలిసి "ఇండిపెండెంట్" పత్రికను ప్రారంభించాడు. 1919 లో అమృతసర్ కాంగ్రెసు మహాసభకు అధ్యక్షత వహించి దౌర్జన్యము, హింస, దమన నీతి స్వాతంత్ర్యోన్ముఖమైపురోగమిస్తూ వున్న జాతిని అణచలేవని బ్రిటిషువారిని హెచ్చరించాడు. ఇంగ్లండు దేశ రాజనీతివేత్తలు చరిత్ర నేర్పిన గుణపాఠాలను విస్మరిస్తే పతనము చెందిన సామ్రాజ్యాల జాబితాలో ఆంగ్లేయ సామ్రాజ్యముకూడా చేరగలదని స్పష్టీకరించాడు. అపిమ్మట బ్రిటిషువారు ప్రవేశ పెట్టనున్న రాజకీయ సంస్కరణలను దేశాభ్యుదయానికై వినియోగించు కోవలసిందని విజ్ఞప్తి చేశాడు. బ్రిటిషువారు న్యాయము చేస్తారన్న నమ్మకమొకటి ఆయనకు వుండేది రాజ్యాంగ సమ్మతమైన పద్ధతులను మొదట పరీక్షించి చూడవలెనని ఆయన అభిప్రాయము. కనకనే ఆయననుమితవాది అన్నారు; కాని ఆయన లక్ష్యము దేశ స్వతంత్రము కావడమే. "నేను మరణించడమే జరిగితే స్వతంత్ర భారత మాత ఒడిలో మరణించాలని నాకోర్కె" అని ఆయన అనేవాడు, "అధినివేశ ప్రతిత్తి అనండి, సంపూర్ణ స్వాతంత్ర్యమనండి, మరేమైనా అనండి, నాకు కావలసిందల్లా భారతీయులంతా ఏకోన్ముఖముగా స్వాతంత్ర్యం కోసం పోరాడడమే" అని ఆయన అన్నాడు

కాని ఆయనఆశించినట్లుగా బ్రిటిష్ పరిపాలకులలో పరివర్తనము రాలేదు. పంజాబులో దురంతము జరిగింది. ఖిలాఫత్ ఉద్యమముపై దమన నీతి ప్రయోగించారు. మోతీలాలు ఉద్యమవాది అయ్యాడు. మహాత్మాగాంధీ పిలుపుపై 1921లో స్వాతంత్ర్యోద్యమములో దూకాడు. బ్రిటిషు ప్రభుత్వము ఆయనను అరెస్టుచేసి ఆరు నెలల కారాగారవాస శిక్ష విధించింది జైలునుంచి విడుదల కాగానే కాంగ్రెసు కార్యదర్శి పదవి స్వీకరించాడు. దేశములో పర్యటించి కాంగ్రెసు నిర్మాణాత్మక కార్యక్రమాన్ని ప్రచారము చేశాడు. కాంగ్రెసు ఖిలాఫత్ స్వరాజ్య పక్షమును నెలకొల్పాడు. 1923లో స్వరాజ్యపార్టీకి నాయకుడై, సంయుక్త రాష్ట్రములలోని సప్తసాగరాల ప్రతిపత్తిగా కేంద్రశాసన సభకు పోటీలేకుండా ఎన్నికోబడి, ప్రజాపక్ష ప్రతిపక్ష నాయకుడై రాజ్యాంగ సమ్మతమైన సహాయ నిరాకరణ విధానము నవలంబించి బ్రిటిషు పాలకులకు సింహస్వప్నమై మెలిగాడు. భారతదేశానికి రాజ్యాంగ శాసనము రచించుటకై సర్వపక్ష మహాసభవారు నియమించిన సంఘానకు అధ్యక్షుడై ఆయన సిద్ధపరచిన నివేదిక "నెహ్రూ రిపోర్టు" అని వ్యవహరింపబడి, ఆయన రాజకీయ రాజనీతిజ్ఞతకూ, ప్రజ్ఞాపాటవములకు తార్కాణమై వెలుగొందినది.

1928లో మోతీలాలు తిరిగి కలకత్తా కాంగ్రెసు మహాసభకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడి సర్వపక్ష మహాసభ తరపున రూపొందించబడ్డ నివేదికను కాంగ్రెసుచేత ఆమోదింపజేశాడు. ఆనివేదిక ప్రాతిపదికగా భారతదేశములో రాజ్యాంగ సంస్కరణలు ప్రవేశ పెట్టవలెనని బ్రిటిషు పార్లమెంటుకు విజ్ఞప్తి చేశారు. కాని బ్రిటిషు ప్రభుత్వము సమ్మతించలేదు. 1929లో లాహోరులో జవహర్‌లాలు అధ్యక్షతన జరిగిన కాంగ్రెసు మహాసభలో భారత దేశలక్ష్యము సంపూర్ణ స్వరాజ్యమేనని ఉద్ఘాటింపబడింది. లాహోరు మహాసభ ఫలితమునకు మోతీలాలు సంతృప్తి చెందాడు. ఆ మహాసభ తీర్మానము ననుసరించి తన శాసనసభా సభ్యత్వానికి రాజీనామా యిచ్చి స్వరాజ్య పక్షమువారిని, సకల భరత వర్షవాసులను గాంధీమహాత్ముని నాయకత్వాన్ని ఆమోదించి స్వాతంత్ర్య సమరములో పాల్గొనాలని బోధించాడు. 1931 మార్చిలో దేశవ్యాప్తముగా శాసనోల్లంఘనోద్యమము ఆరంభమైంది. ప్రభుత్వము జవహర్‌లాలును నిర్బంధించింది. అప్పుడు మోతీలాలు తాత్కాలికముగా కాంగ్రెసు అధ్యక్షపదవిని స్వీకరించి ఉద్యమనేత అయ్యాడు జూన్‌లో బ్రిటిషు ప్రభుత్వము అహమ్మదాబాదులో ఆయనను అరెస్టుచేసి విచారణ సల్పి ఆరు నెలల జైలుశిక్ష విధించింది

జైలునుండి విడుదల అయిన తరువాత ఆయన ఆరోగ్యము క్షీణించింది. అయినా ఉద్యమ బాధ్యతలను నిర్వర్తిస్తూనే వున్నాడు. వైద్యులు ముస్సూరీ వెళ్ళి విశ్రాంతి తీసుకోమనగా ఆయన ప్రయాణానికి సిద్ధమవుతూవున్న సమయములో ప్రభుత్వము ఆయననుఅరెస్టుచేసి నైనీ జైలులో నిర్బంధించింది. అక్కడజవహర్‌లాలు కూడా నిర్బంధములో వున్నాడు. జైలులో మోతీలాలు ఆరోగ్యము మరీ క్షీణించగా ప్రభుత్వం ఆయనను విడుదల చేసింది. కాని జవహర్‌లాలును మరల నిర్బంధించింది. దేశంలో ఎందరో వీరులు, వీరాంగనలు కారాగారముల పాలవుతున్నారు. తాను అలా ఆశక్తుడై పడివుండడము జాగు లేదనుకున్నాడు. ఆరునూరైనా సరే ప్రాణం పోయినాసరే సర్వశక్తులతో ఉద్యమాన్ని కడతేర్చవలసిందేనను కున్నాడు. కాని కదలలేని పరిస్థితిలో వున్నాడు. ఆస్థితిలో వున్న ఆయన దెబ్బతిన్న సింహమువలె కన్పించేవాడట శరీరములో శక్తిలేదు. కాని ఆయన ఆత్మశక్తి అపారమైనది. రేయింబవళ్ళు దేశము సంగతే ఆలోచించేవాడు. శారీరకముగా, మానసికముగా ఆయనకు పూర్తి విశ్రాంతి అవసరమని వైద్యులు చెప్పగా, కుమారుని కోర్కెపై సముద్రయానం చేద్దామని కలకత్తా వెళ్ళాడు. కలకత్తాలో వుండగానే కోడలు కమలా నెహ్రూను ప్రభుత్వము అరెస్టుచేసినట్లు వార్త అందింది. స్త్రీలు పోలీసులతో ఘర్షణ పడడము, నిర్బంధితులు కావడము ఆయనకు ఇష్టములేదు. కాని వారి పట్టుదలను చూచిన మీదట ఆయన భారత నారీలోకమును మనసారా పొగిడాడు. ఆయన సూచనపై 1931 జనవరి 26 తేదీన దేశమంతటా "స్మరణ తీర్మానము" సభలలో ఆమోదింపబడింది. అందులో భారత వీరాంగనలకు దేశీయులు జోహార్లుఅర్పించారు. ఆయన హఠాత్త

جنوبی ہند کا عظیم الشان شوروم عینک سازی

دو دار الامتحان بصارت

جنتا آپٹیشن

متصل مرلیدھر باغ زوبرونیو وسنت وہار لاج نظام شاہی روڈ حیدرآباد جسکا یکم مئی ۵۷ء کو وزیر صحت وطبابت حکومت حیدرآباد نے افتتاح فرمایا ہے جہاں پر حیدرآباد کے مشہور و معروف ڈاکٹر۔ ایس ایم نظامی صاحب (ممتحن چشم خصوصی) خود امتحان چشم اور ضرورتمند لوگوں کو عینکیں بھی تجویز کرتے ہیں لہٰذا اب آپ کو امتحان چشم و خریدی عینک کیلئے کلکتہ، بمبئی، مدراس، جانے کی ضرورت نہیں کیونکہ ہمارے یہاں آنکھوں میں دوا ڈال کر تاریک کمرہ میں لائیٹ کے ذریعہ باقاعدہ امتحان چشم کیا جاتا ہے غریبوں۔ طلباء۔ و اساتذہ حضرات کے لیئے خاص رعایت رکھی گئی ہے

(پتہ صحیح یاد رکھیئے)

ممتحن چشم جنتا آپٹیشن

دوبرونیو وسنت وہار لاج۔ نظام شاہی روڈ حیدرآباد

అవారి, అనూరాధ చిత్రముల నిర్మాతలనుండి మరియొక చిత్రం.

ఎల్. బి. లచ్మన్ వారి

మేమ్ దీది

తా॥ తనూజ. జయంత్. డేవిడ్. ధుమల్. లలితాపవర్.

దైరెక్షన్: హృషీకేశ్ ముఖర్జీ.

సంగీతం: సలిల్ చౌదరి

ప్రభాత్ అలంకార్

హైదరాబాద్ సికింద్రాబాద్

2 ఆటలు: 6-30, 9-30

—అన్నపూర్ణా పిక్చర్స్ రిలీజ్.

నేటి నుండి 4 మే గురువారము వరకు

డైలీ మ్యాటినీ 2-30 గం॥

బొమ్మల పెళ్లి

తా॥ శివాజీగణేశన్, జమున, రమణారెడ్డి, గుమ్మడి, సూర్యకాంతం.

కమల్ టాకీస్

చాదర్ ఘాట్.

7 వ సంయుక్త వారము

భక్త జయదేవ

అంజలీదేవి. నాగేశ్వరరావు.

సాగర్ హైదరాబాద్.

ఆటలు: 6-00, 9-30.

మరియు రామా- వరంగల్

(Trupix) విజయ విడుదల.

7 వ సంయుక్త వారం

బి. వి. ఎస్. ప్రొడక్షన్స్ వారి

పాపాల భైరవుడు

అంజలీదేవి, దేవిక, సంధ్య, బాలాజి, నంబియార్, వీరప్ప.

రామేశ్వర్- మీర్జాల్‌గూడ

మరియు లక్ష్మి వరంగల్

ప్రభాత్ నిజామాబాద్

—పూర్ణా విడుదల.

ఎంప్లాయిమెంటుఎక్స్ఛేంజీల గురుతర కృషి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

ప్రస్తుతం దేశంలో 300 కు కొంచెం పైచిలుకుగా ఉన్న ఉద్యోగ సాధక కార్యాలయాలలోను దాదాపు 170 కార్యాలయాలు రెండవ ప్రణాళికా కాలంలో ప్రారంభించబడినాయి అంతిమంగా ప్రతి జిల్లాకు ఒక ఉద్యోగ సాధక కార్యాలయం స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ ఉద్యోగసాధక కార్యాలయాలే కాకుండా అభివృద్ధి పథకాలు అమలు జరిగేచోట్ల ప్రత్యేక ఉద్యోగ సాధక కార్యాలయాలు ఉన్నాయి. ఎక్కువగా ఉన్న పనివారిని అవసరమయిన చోట్లకు త్వరితముగా పంపే కార్యక్రమాన్ని సుశిక్షితులయిన సిబ్బందిని సమకూర్చే కార్యక్రమాన్ని యీ కార్యాలయాలు నిర్వహిస్తాయి. వీటికితోడు బొగ్గుగనులవద్ద, విశ్వవిద్యాలయాలలోను ఉద్యోగ సాధక కార్యాలయాలు ఉన్నాయి.

చివరి వర్గానికి చెందిన ఆయిదు కార్యాలయాలు ఢిల్లీ, కలకత్తా, కేరళ, వారణాసి, లఖ్‌నౌర్ విశ్వవిద్యాలయాల్లో ఉన్నాయి. వీటిని సమూనా ప్రాతిపదికపై యేర్పాటు చేశారు. ఉద్యోగసాధకం విషయంలో సహాయం చేయడమే కాకుండా విశ్వవిద్యాలయ విద్యార్థులకు గల వృత్తి ఉద్యోగ అవకాశాలను గురించిన సమాచారంకూడా ఈ కార్యాలయాలు వారికి అందజేస్తాయి. తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈపథకాన్ని ఇతరవిశ్వవిద్యాలయాలకు విస్తరించడం జరుగుతుంది.

మెసర్స్ కల్వసూర్యవారాయణ

మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్. ఏప్రిల్ 29

(క్వింటల్ ధరలు)

వానకాలంబియ్యం	57-00 59-50
సర్కులు	52-00 53-50
సాలక్కులు	56-00 58-00
24 నంబర్లు	62-00 64-00
బంగారుతీగెలు	67-00 71-00
గుజ్జలు	59-00 60-00
గొటైబియ్యం	48-00 51-00
కుసుమబియ్యం	59-00 60-00
దొడ్డబియ్యం	52-00 54-50
నంబర్లు	55-00 59-00
పొంబర్లు	67-00 70-00
కొత్తపొంబర్లు	64-00 69-00
మాశలు	28-00 33-00
వరంగల్ పొం. పొ॥	74-50 75-00
బన్సి గోధుమలు	53-00 56-00
శరభతి గోధుమలు	55-50 54-00
జున్నులు	53-00 54-00
కందులు పెద్దవి	40-00 42-50
కందులు చిన్నవి	38-00 40-50
మినుములు	52-00 55-00
పెసలు	45-00 46-50
తెల్లం కొ॥	28-00 37-00
నీవళ్ళు కొ॥	53-00 56-00
ఆ కొన్నలు	86-00 88-50
కొన్నలు	83-00 85-00
మిరపకాయలు	110-00 205-00
పసుపు	85-00 97-00
ఉల్లిగడ్డ కొ॥	7-00 10-00
ఉలితిండు కొ॥	82-00 95-00
నల్ల వులువలు	38-50 84-00
తెల్లవుల్వులు	130-00 165-00
సద్దలు	85-00 87-00
పెద్ద కందిపప్పు	54-00 55-00
చిన్న కందిపప్పు	50-00 52-00
శనగపప్పు	51-00 54-00
పెసరపప్పు	70-00 73-00
మినుపపప్పు	70-00 72-00
ఆముదాలు	64-00 65-00
అంపిండి	43-00 44-00
ఇలాతిదాన చి॥ 1॥	85-00 88-00
యెర్ర నువ్వులు	100-00 120-00
అల్లం	5[illegible]-00 60-00
యెల్లిగడ్డ	55-00 75-00
పల్కునూనె	21-62 21-75
ధనియాలు	85-00 95-00
ఆలుగడ్డ	3-50 3-75

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు

ఫోన్ నెం. 4690.

హైదరాబాదు. ఏప్రిల్ 2

బంగారము	441-75
ఆశోక్ చీపులు	442-00
నవరస్	95-00
వెండి 100 తు.	239-00
చిల్లర	2-44

గుంటూరు జిల్లాలో మిరపపంట అమ్మకం కొనుగోలు

మార్కెట్ యార్డులవేలం విధానాన్నే కొనసాగించాలని అభ్యర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 31

గుంటూరు జిల్లా మిరపకాయ ఉత్పత్తి దారుల సంఘ కన్వీనరు గుంటుపల్లి వెంకటేశ్వరరావు గారిలా తెలుపుచున్నారు:-

గుంటూరు జిల్లాలో మిరప పంట కొనుగోలు, అమ్మకం నిర్ణీతమైన మార్కెటు యార్డులలో వేలం పద్ధతి ద్వారా జరుగవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేయడం, తద్వారా రైతాంగం తమ పంటను మార్కెటు యార్డులలో అమ్ముకొని ఎట్టి దిగుబడులు లేకుండ తమ పంటకు వచ్చిన ధర రాబట్టుకోవడం ఆరంభించడంతో కొన్ని సంవత్సరాలనుండి దళారీ వ్యాపారం ద్వారా రైతులను నిలువు దోపిడుదోయుచూ లాభాలార్జించిన కమీషన్ వ్యాపారస్తులు వారికాబేదార్లు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ చేసి యింజక్షన్ ఉత్తర్వు ద్వారా మార్కెటు యార్డులను ఆపు చేయించారు.

తదుపరి ప్రభుత్వం వారు యీ యింజక్షన్ ఉత్తర్వుపై అప్పీలు చేయగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి 21-4-61వ తేదీన ఇంజక్షన్ ఉత్తర్వు పిటీషన్‌దార్లకు మినహా మొత్తం రైతులకు వర్తించకుండా రద్దు చేయడం జరిగింది. వెంటనే మిగతా రైతులంతా మార్కెటు యార్డులలో వేలం విధానం ద్వారా తమపంటను అమ్ముకొని సక్రమధరను రాబట్టుకొనుటకు అవకాశం కల్పించబడింది

కమీషన్ వ్యాపారులు, వారి కాబేదార్లు కొన్ని వేల డబ్బుపోగు చేసి తమ దోపిడిని నిరాటంకంగా సాగించుకొనుటకు ఇంకా తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు. రైతులను కొల్లకొట్టుటకు వారంతా ఉమ్మడిగా కృషిచేస్తున్నారు

కమీషన్ వ్యాపారులు, వారి కాబేదార్లు హైకోర్టులో నిజాన్ని కప్పిపుచ్చి వింత వాదనలతో తమ కార్యాన్ని సాధించుకోజూస్తున్నారు

వారి దోపిడినుండి రక్షింప బడుటకు రైతులంతా ఐక్యంగా కృషి చేయవలసిన అవసరమెంతైనా ఉంది. రైతులకు యీ కమీషన్ వ్యాపారులవల్ల గలుగుచున్న అపార నష్టాన్ని హైకోర్టు దృష్టికి గూడ తీసుకురావలసి ఉంది రైతులు యీ విషయంలో ఏమాత్రం అజాగ్రత్త వహించినా తిరిగి కమీషన్ వ్యాపారుల నిలువు దోపిడి నిరాటంకంగా సాగించే అవకాశం ఉంది.

ఈ దోపిడీదారులకు వ్యతిరేకంగా పోరాటం సాగించడం మన అవసరమని రైతాంగం గ్రహించి ముందుకు రావాలి.

రైతాంగమునకు న్యాయం జరగాలంటే, మార్కెటు యార్డుల వేలం విధానం అవసరమని రుజువయింది ఈ విధానాన్ని నిలువు కొనుటకు రైతులంతా సమష్టిగా కృషి చేసి యీ విధానం ద్వారా రైతులకు జరుగుచున్న మేలు, లాభం హైకోర్టు దృష్టికి తీసుకురావాలి.

ఇందుకోసం ఉమ్మడిగా, కలసికట్టుగా, ఎట్టి విభేదాలకు తావు లేకుండా కృషి జేయాలి.

— —

వడ్డీ వ్యాపారం క్రమబద్ధం చేయడానికి నమూనా బిల్లు

కేంద్ర ఆదివాసి సంక్షేమ మండలి నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

ఆదివాసులకు అప్పులిచ్చే పద్ధతిని క్రమబద్ధం చేసేందుకూ, వారి పాత అప్పుల విషయంలో సమాధానం కుదిర్చేందుకూ ప్రవేశపెట్టదగు నమూనా బిల్లును రాష్ట్రాలకు పంపాలని కేంద్ర తలపెట్టింది.

ఈ మధ్యాహ్నం ఇక్కడ జరిగిన ఆదివాసి సంక్షేమ కేంద్ర సలహా మండలి సమావేశంలో యీ విషయము వెల్లడయింది దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యీ సమావేశానికి అధ్యక్షత వహించారు. దేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి ఎస్. దాతార్ షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు జాతుల కమిషనరు, శ్రీ ఎల్. ఎమ్. శ్రీకాంత్ కూడా హాజరయ్యారు.

ఆదివాసి ప్రాంతాలలో సాధించిన అభివృద్ధి సమీక్షించేందుకు నియమించబడిన లేబర్ కమిషను నివేదిక అందిన తరువాతనే యీ ముసాయిదా బిల్లు ప్రకటించబడుతుంది.

ఆదివాసి అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు పెంపొందిస్తున్నందుకు కొంత మంది సభ్యులు సంతృప్తి వ్యక్తిపరిచారు. ఈ విషయమైన యితోధిక కృషి సాగాలని యీమండలి సిఫార్సు చేసింది.

బొగ్గుగని కార్మికుల సంక్షేమం

త్రైపాక్షిక సంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

బొగ్గుగనుల కార్మికుల పరిస్థితులను మెరుగు పరచడానికి అనేక చర్యలు రెండురోజులుగా జరుగుచున్న మెగ్గుగనుల వ్యవహారాల త్రైపాక్షిక పారిశ్రామిక సంఘ సమావేశంలో ఆమోదించబడినాయి. కేంద్ర కార్మిక, ప్లానింగు మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశం నేటితో ముగిసింది.

కొత్త గృహనిర్మాణ పథకం క్రింద 1955-66 లోగా ఒక లక్ష చవుక ఇళ్ళను నిర్మించాలనీ బొగ్గుగనుల కార్మికుల సంక్షేమ నిధికి చేరిన రు. 6 కోట్లను అందుకు వెచ్చించాలనీ ఆ తర్వాత బొగ్గుపైగల రు. 49.21 నయాపైసల సెస్సును ఒక రూపాయికి పెంచాలనీ ఆ సంఘం నిర్ణయించింది.

బొగ్గుగని కార్మికుల ఋణభారాన్ని తీర్చడానికి పరపతి సహకార సంఘాలను సహకార వాడకందారుల సంఘాలను యేర్పాటు చేయడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలనీ అట్టిసంస్థలను పటిష్టంచేయడానికి సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సహాయాన్ని స్వీకరించాలని, సహకార సంఘాలనమోదు నిబంధనలు సులభతరం చేయాలనీ ఈ సంఘాలు స్థాపించడానికి యజమాని కార్మిక ప్రతినిధులు కలుసుకోవాలని బొగ్గుగనుల ప్రాంతాలలో విడివ్యక్తుల వడ్డీ వ్యాపారాన్ని తొలగించాలనీ ఈ సంఘం కోరింది.

కేంద్ర ఉక్కు, గనులు, ఇంధనం శాఖ మంత్రి సర్దార్ స్వర్ణసింగు, కార్మిక ఉపమంత్రి శ్రీ అబీద్ అలీ, ప్లానింగు ఉపమంత్రి శ్రీ ఆర్.ఎస్. మిశ్రా యజమానుల ప్రతినిధులు, కార్మికుల ప్రతినిధులు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు యీ సమావేశానికి హాజరయినారు.

బొగ్గుగని కార్మికుల ఆర్థిక పురోభివృద్ధికి యీ పరిశ్రమ తోడ్పడేందుకు గల అవకాశాలను పరిశీలించడానికి ద్విపక్ష సంఘం నెలకొల్పడానికి యీ సమావేశం అంగీకరించింది. ఉత్పత్తి శక్తిని పెంపొందించడానికి పొదుపరితనం అలవరచుకోడానికీ సంక్షేమ సౌకర్యాలు కల్పించడానికి తీసుకోవలసిన చర్యలను కూడా ఈ సంఘం పరిశీలిస్తుంది. బొగ్గుగని కార్మికులకు మంచినీటి సరఫరాకు సంబంధించిన యావత్తు సమస్యనూ పరిశీలించడానికి ఉన్నతస్థాయిలో ఒక ప్రవీణుల సంఘమును నెలకొల్పాలన్న సూచనకూడ ఆమోదించబడింది.

బొగ్గుగని కార్మికుల ఉద్యోగ విరమణ వయస్సు విషయంలో గనులలో పల పనిచేయడానికి పనికిరానివారికి వీలయినంతవరకూ గనులబయట పనులు కల్పించాలనీ పనికి పనికిరాదని వైద్యులు నిర్ణయించిన వారికి నష్టపరిహారం యిచ్చేవిషయాన్ని చీఫ్ కార్మిక వ్యవహారాల కమిషనర్ పరిశీలించాలనీ, గనులలోపల పనిచేసేవారికి మేనేజిమెంటు ఖర్చుతో హారికెన్ లాంతర్లు సప్లయిచేయాలనీ ఇందు నిమిత్తము 1960 మే 1 వ తేదీనుంచి కార్మికుల జీతాలనుంచి తీసుకున్న మొత్తాలను తిరిగి యిచ్చివేయాలనీ, కార్మికులకు మూడునెలల కొకసారి బోనసయిచ్చే పద్ధతి కొనసాగాలనీ ప్రావిడెంటు ఫండును బోనసు పథకం నుంచి వేరు చేయాలనీ నిర్ణయించబడింది.

రిక్రూటుమెంటు, విద్య, శిక్షణ, భద్రత, ప్రచారం, ప్రమాదాల నివారణకు సంబంధించిన సాంకేతికవిజ్ఞానం, మేనేజిమెంటు యొక్క అమలుసంస్థల యొక్క పాత్రలు సమీక్షించబడ్డాయి.

— —

విగ్రహారాధన వ్యతిరేక ప్రచారం

(మా. వి.)

కర్నూలు, ఏప్రిల్ 30

"భగవద్గీతలోనిగాని, ఉపనిషత్‌లోగాని విగ్రహారాధన చేయవలెనని ఎక్కడా సూచించలేదని" ఆస్తిక వాది శ్రీ పండిత గోప దేవశాస్త్రి దర్శనాచార్యులు గత 18వ తేదీనుండి 24 వరకు జరిగిన సప్తాహములో పైవిధంగా తెల్పారు.

ఆయన యింకా ఇలా అన్నారు.

"దేవాలయాలు, విగ్రహాలు కేవలం మానవ కల్పితాలే. అందులో బ్రాహ్మణులు ఇతర కులాలలో విద్య లేనందువల్ల తమ వృత్తిగా పెట్టుకొని అమాయక బ్రాహ్మణేతరులకు మూఢనమ్మకాన్ని కలుగజేశారు. ఉదాహరణకు శ్రీరామపట్టాభిషేకమని; కళ్యాణమని చేస్తూ సీతమ్మ మెడలో శ్రీరాములు తరపున పూజారి తాళికట్టడము మహాపరాధము. ఇలాంటి అవకతవకలను కలుగజేస్తూ విజ్ఞానంలేని వారికి విగ్రహారాధన కలుగజేస్తారు."

శ్రీ డి. వి. స్వామి వందన సమర్పణం చేశారు.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

మంగళవారం, మే 2

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ. 6-40 భక్తిరంజని (విజయవాడ నుండి కిలే). 7-00 తె-వా, 7-15 విజయవాడ పలె 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 జియాఉల్ హసన్; సితార్ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 సుగమ్ సంగీత్ 1-15 యశోదాబాయ్: ఖయాల్ 1-30 వాద్య గోష్ఠి: నిలయ విద్వాంసులు 1-50 తె-వా, 2-00 తుమ్రీ దాదా 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి పలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు 7-30 సాహిత్యనందిని 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-50 ప్రసంగము (ఉర్దూ) 8-00 శ్రోతలు కోరిన పాటలు 8-30 యశోదాబాయ్: ఖయాల్ దుర్గ 8-45 జియాఉల్ హసన్: సితార్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 యశోదాబాయి: ఖయాల్ బిహాగ్ 9-45 సుగమ్ సంగీత్ 10-00 జియాఉల్ హసన్: సితార్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ పలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ పలె, 2-00 కె.ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ పలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైదరాబాద్ ఎ పలె 7-45 వీణ: నిలయవిద్వాంసుడు 8-00 హైదరాబాదు ఎ పలె, 9-15 కె.ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్ 9-30 హరికథా కాలక్షేపం (విజయవాడ నుండి కిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 ముత్తులక్ష్మి మహాదేవన్ 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (హైదరాబాదు నుండి కిలే), 1-00 పేరంటం 1-30 ఎమ్. వేణు 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్యనందిని (హైదరాబాద్ నుండి కిలే) 7-45 బొమ్మరిల్లు పాటలు 8-00 ముత్తులక్ష్మి మహాదేవన్ 8-30 కల్పలత-శ్రోతలు కోరిన పాటలు 9-00 ఆం-వా, 9-15 పుస్తకపఠనం 9-30 హరికథ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఇజ్లెందు మున్సిపాలిటీ భూములు

మంజూరీలు యిచ్చుట నిలుపుదల

ఇజ్లెందు, ఏప్రిల్ 30

ఇజ్లెందు మున్సిపాలిటీవారు సింగరేణి కాలరీస్ కంపెనీవారు కోర్టు నుండి పొందిన యింజక్షన్ ఉత్తర్వుల ననుసరించి ప్రజలకు భూములు యిచ్చుటకు మరియు యివ్వబడిన భూములపై గృహములు నిర్మించుటకు అనుమతులు యిచ్చుట నిలుపుదల చేయుట జరిగినది. 25-4-61 నాటి సమావేశంలో పై యింజక్షన్ వ్యవహారాలు కోర్టులోపరిష్కారం అయ్యేవరకూ ఎటువంటి ఉత్తర్వులు యివ్వగూడదని కూడా నిర్ణయించవైనది.

ఈ పరిస్థితులపట్ల ప్రజలు చాలా కంగారుగా వున్నట్లు తెలుస్తుంది.

పోలీసు క్రీడోత్సవాలు

మే 2న గోషామహాల్ స్టేడియంలో

హైదరాబాద్, ఏప్రిల్ 30

హైదరాబాద్ చిల్డ్రెన్స్ ఎయిడ్ సొసైటీ సహాయార్థం గోషామహాల్ స్టేడియంలో మే 2వ తేదీ సాయంత్రం జరిగే పోలీసు క్రీడోత్సవాలలో ఆరువందలమందికి పైగా పాల్గొంటారని తెలుస్తున్నది ఈ సందర్భంలో క్రీడాకారులచే ఆకర్షణీయమయిన కార్యక్రమాలు నిర్వహించబడతాయని, వీటిని తిలకించవచ్చే ప్రేక్షకులకుమంచి వసతులు కల్పించబడ్డాయని కూడా తెలుస్తున్నది.

— —

ఎవాక్యూలస్తుల కస్టోడియన్ కార్యాలయం బొంబాయికి తరలింపు

హైదరాబాదులోని కాందిశీకుల ఆస్తులకు కస్టోడియన్ కార్యాలయం ఏప్రిల్ 30వ తేదీనుంచి మూసివేయబడుచున్నది. ఈ కార్యాలయముతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపదలచిన వారు యికముందు బొంబాయిలోని కాందిశీకుల ఆస్తుల కస్టోడియన్ కార్యాలయానికి వ్రాయాలని తెల్పబడుచున్నది.

జీతాల రోజునే పొదుపు చేయుండి

జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికేట్లలో పొదుపు పెట్టండి

విపరాయి సమీపంలో వున్న ఏ పోస్టాఫీసులోనైనా లభిస్తాయి

DA 69/328

మీరు ఈ నెల ప్రీమియం చెల్లించాలి కదూ?

అయితే సకాలములో ప్రీమియం నోటీసులో సూచించిన కార్యాలయములో మాత్రమే చెల్లించండి.

దబ్బులో కూడ ప్రీమియం నోటీసు జతపరచండి. ఆనోటీసు మీ వద్ద లేకపోతే క్రింది వివరాలు తెలుపుతూ సరైన కార్యాలయములో ప్రీమియం చెల్లించండి :

- మీ పట్టా నెంబరు
- గడువు తేదీ
- చెల్లించు విధము (మాసవారీ, త్రైమాసికము, అర్ధ సం. రం., సింగిల్)

ప్రీమియం వసూలు చేయుటకు కార్పొరేషనువారే అనుమతించబడిన బ్యాంకు ద్వారా చెల్లించినట్లైన పై సూచించిన వివరాలన్నీ బ్యాంకునకు తెలుపవలయును. అందువల్ల ఆ బ్యాంకు సరైన కార్యాలయమునకు సమాచారమును పంపుట సులభమగును.

ప్రీమియం నోటీసు మీకు అందక పోతే దానికొరకు మీరు ఆగవద్దు.

సకాలములో ప్రీమియం చెల్లించండి

జీవిత భీమా

మీరు భీమా చేసిన నాడే మీకు రక్షణ

ASP/LIC/AS-14C TEL

రాష్ట్రపతిచే ఉత్తమ బహుమతి నొందిన మనోజ్వల హిందీ చిత్రము.

8000 అడుగుల పొడవుగల ఆకర్షణీయ గాథ మరియు ఇంపైన పాటలతో నిండిన ఉత్తమ చిత్రం.

"ఇష్కిషక్ యేహ్ దునియా వాలే బేకార్ కి బాతే కర్తే హైం"

39 వ వారము

కె. ఆసిఫ్ మొగల్-ఎ-ఆజం

ప్యాలెస్ హైదరాబాదు.

ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45 మరియు 9-30 గం॥

మరియు జిల్లా ముఖ్య కేంద్రములలో నడుచుచున్నది.

(Balar) —తెమిసీ విడుదల

నగర వార్తలు

పల్లికువర్కు మంత్రి పర్యటన

పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు మే 3వ తేదీ ఉదయం 10-05 గంటలకు జయలుదేరి మద్రాసు వెళ్ళి అచ్చటి నుంచి తిరుమలై వెళ్తారు. తర్వాత ఆయన మదనపల్లి, కోన, హార్సీ కొండ లలోను పర్యటిస్తారు.

పారిశ్రామిక వివాదం

వరంగల్లులోని ఉప్పు ఫ్యాక్టరీల యజమానులకూ, పనివారలకు మధ్య "కుడివరం" చెల్లింపు విషయంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదం పరిష్కారంనిమిత్తమై హైద్రాబాదులోని పారిశ్రామిక వివాదాల వ్యాయస్థానానికి నివేదించబడినది.

మే దినాన కార్మికులకు సెలవు

ప్రభుత్వ కార్మాగారాలన్నింటిలోనూ తగినంతమంది కార్మికులు ముందుగానే కోరిపట్లయితే, వారు మే దినోత్సవాలలో పాల్గొనటానికి వీలుగా, మే1వ సెలవుగా ప్రకటించుమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా సంస్థల అధిపతులకు శాఖీదు లను పంపింది. అయితే ఆ రోజుకు బదులుగా ఇంకొక సెలవుదినం వాడుకోవటానికి కార్మికులు ఆమోదించిన పక్షంలోనే సెలవుఇవ్వబడుతుంది. ఈ దేవిధాలాన్ని అనుసరించుమనిప్రయివేటు పారిశ్రామిక సంస్థలను కూడా ప్రభుత్వం కోరింది. ప్రయివేటుసంస్థల యజమానులు సహకరిస్తారని ఆశించబడుతోంది.

జంటనగరాలలో మే దినోత్సవ కార్యక్రమాలు

ఆజాంజాహీ మిల్సు ఆర్. టి. సి. కార్మికులు మే దినోత్సవ సందర్భముగా ఈ క్రింది కార్యక్రమాలు నిర్వహింపబడతాయి.

ఉదయం శాలివీలో కార్మికుల ఊరేగింపు, జండా ప్రతిష్ఠ జరుగుతాయి. తర్వాత బహుమతులు ఉత్సవ ప్రాశస్త్యమును గురించి ఉపన్యసిస్తారు. గ్రంథాలయ కేంద్ర మందిరానికి ఆర్.టి.సి. కార్మిక సంక్షేమాధికారి ప్రారంభోత్సవం చేసిన అనంతరం విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టబడుతుంది. సాయంత్రం మే దినోత్సవము గురించి ఉపన్యాసాలు, విచిత్ర వేషధారణ పోటీలు బహుమతి ప్రదానం నాటక ప్రదర్శనము జరుగుతాయి.

మే దినోత్సవ సందర్భంలో సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన ఊరేగింపు, బహిరంగసభ జరుగుతాయి.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్. ఆర్.టి.సి. సిబ్బంది సంస్థల సంయుక్త యాజమాన్యాన ఊరేగింపు పతాక ప్రతిష్ఠ బహిరంగ సభలు జంట నగరాలలో జరుగుతాయి.

హిందూ మజ్‌దూర్ సభ యాజమాన్యాన మింట్ ఆవరణ నుంచి ఊరేగింపు జయలుదేరతీయబడుతుంది. రఘునాథ బాగ్‌లో మధ్యాహ్నము జరిగే కార్మిక సమ్మేళనానికి శ్రీ బి. ఎస్. మహాదేవ్ సింగ్ అధ్యక్షత వహిస్తారు. ప్రముఖులు ప్రసంగిస్తారు.

కవి సత్కారం

చిక్కడపల్లిలో, నిన్న జరిగిన సాహిత్య సదస్సులో శ్రీ పులిపాక జగన్నాథరావు రచించిన జ్యోత్స్నలు అనే కృతిని శ్రీ వెంపటి శాలకోటేశ్వరరావు ఆవిష్కరించి కవిని ఉచిత రీతిని సత్కరించారు.

స్థానిక వార్తలు

నిన్న సాయంత్రము జరిగిన పార్లిగాటూల్స్ సిబ్బంది సంఘ సర్వసభ్య సమావేశంలో సంస్థ కార్యదర్శి శ్రీపార్థసారథి నిన్నటిరోజున చేయనంకల్పించిన ఉపవాస దీక్షను విరమించబడినది. యూనియన్ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరెడ్డికి ప్రాగాటూల్స్ కార్పొరేషన్ పాలకవర్గ అధ్యక్షులు వ్రాసిన సానుభూతితో కూడిన ఉత్తరం అందడంవల్ల యీనిర్ణయం సభలో తీసుకోబడింది.

ఢిల్లీలో బుద్ధుని స్మృతి చిహ్నంగా సుందరోద్యానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

రాష్ట్రపతి భవనానికి పశ్చిమంగా రెండు మైళ్ళ దూరాన ఒక విలక్షణమైన సుందరోద్యానం వున్నది. అదే గౌతమబుద్ధుని స్మారకోద్యానవనం. రాజధాని నగరంలో ఎత్తైన ప్రాంతంలోవున్న ఈ ఉద్యానవనంనుంచి పాత, కొత్త ఢిల్లీలలోని కుతుబ్ మీనార్, రాష్ట్రపతి భవనం, జుమ్మా మసీద్, అశోకా హోటల్‌లను చూడవచ్చును. గౌతమ బుద్ధుని బోధనా సిద్ధాంతాలకు ఈ ఉద్యానవనం ప్రతికృతిగా వున్నది.

1956 లో భారతదేశంలో గౌతమ బుద్ధుని 2501 వ జన్మదినోత్సవం జరిపినప్పుడు భారత రాజధానిలో గౌతమబుద్ధునికి సముచితమైన జ్ఞాపక చిహ్నం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

కొండలమధ్య వృక్షములతో నిండివున్న ప్రాంతంలో బుద్ధుని స్మారక చిహ్నంగా ఒక సుందరోద్యానవనాన్ని సెలవొల్పాలన్న తలంపు కలగడం శుభ సూచకం. ఆరావలీ పర్వతశ్రేణి శాఖలకు వేఅ పర్వతాలు.

ఈ ఉద్యానవనానికి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఆ ఉద్యానవనం వివిధ విభాగాలకు వేర్వేరు ప్రణాళికలు తయారు చేశారు 1959 జూన్‌లో ఉద్యానవనపు పని ప్రారంభించబడింది. 44 ఎకరాలలో అభివృద్ధి కృషి చాదాపుగా పూర్తయింది. ఆ ఉద్యానవనములో విశాలమైన ఆకుపచ్చని పచ్చిక బయళ్ళు, విశాలమైన చారులూ, దుబ్బులు, పుష్పములతో నిండివున్న చెట్లు వున్నాయి. అశోక వృక్షాలు, చంపక వృక్షాలు వాటిలో అతిముఖ్యమైనవి. బోధివృక్షంకూడా ఆ ఉద్యానంలో నాటబడింది. ఇప్పటికి 600 మొక్కలు అందులో నాటారు. జపానువద్దతిలో జాపానీట వేయడానికికూడా కొంత ప్రాంతం ప్రత్యేకించబడింది. రెండు వేల అడుగుల పొడవుగల నీటికాలువ ఉద్యానవనమంతటా ప్రవహిస్తున్నది.

అభివృద్ధి కృషి రెండవదశ

అభివృద్ధి కృషి రెండవదశలో ఈ శాలువ మరో 2,400 అడుగులు విస్తరింపచేయ బడుతుంది. మరోకొన్ని వంతెనలు నిర్మించబడతాయి. మరో 1800 మొక్కలు నాటబడతాయి. అదనముగా 7న్నర ఎకరాలస్థలమును పచ్చిక బయళ్ళుగా మారుస్తారు. ఈ దశలో బుద్ధుని స్మారకచిహ్నం 80 అడుగుల ఎత్తుగల ఒక తొడుగు ఆకారంలో వుంటుంది. అది 75 అడుగుల వ్యాసార్థంగల ధర్మచక్రంపై ప్రతిష్ఠించ బడుతుంది. కడు ప్రశాంతంగా వుండే ఆ ఉద్యానానికి రాజధాని నగరవాసులు విశేషంగా రావడం సహజం. ఇప్పటికి సెలవు రోజులలో ప్రజలు అక్కడికి తండోపతండాలుగా వస్తారు. కూర్చోడానికి వీలుగా వుండేస్థలాలు, ఒక కాఫీహోటలు, తదితర సౌకర్యాలు త్వరలోనే కల్పించబడతాయి. ఆ ఉద్యాన వనములో పశుల ప్రదర్శనకేంద్రంకూడా వుంటుంది. అరణ్యాలలో నిండివున్న ఆ ప్రాంతంలో అనేక రకాల పశులున్నాయి.

రెండవ దశ నిర్మాణం పూర్తయిన తర్వాత ఆ పర్వతశ్రేణికి అంటివున్న ప్రాంతంకూడా ఉద్యానవనంలో కలుపబడుతుంది. అప్పుడు అది 400 ఎకరాల మేరకు విస్తరింప చేయబడుతుంది.

వ్యభిచార నేరముల క్రింద యిద్దరు స్త్రీలను గోపాలపురం పోలీసు ఉద్యోగులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమం సికింద్రాబాద్ పోలీసు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ లియాఖత్ అలీఖాన్ పర్యవేక్షణలో నిర్వహించబడినది.

పోలీసు సిబ్బంది జరిపిన దాడులలో దొంగ సారాయి వుంచుకొన్న నలుగురిని, సట్టా వ్యాపారం సాగిస్తున్న యిద్దరిని నగర పోలీసు చట్టం క్రింద మరో 16 మందిని అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒకనిని నిర్బంధంలోకి తీసుకొన్నది.

ముడిసరుకుల దిగుమతి

హైదరాబాద్, ఏప్రిల్ 30

1961 ఏప్రిల్ లగాయతు సెప్టెంబరు వరకు-ఆరు నెలల పాటు ముడి సరుకుల దిగుమతికై అనుసరించే కంట్రోలు విధానాన్ని భారతప్రభుత్వము రెడ్‌బుక్‌లో ప్రకటించింది. ఈసరుకులను వాస్తవంగా ఉపయోగించేవారు. (లఘు పరిశ్రమలయూనిట్లు, నాన్ షెడ్యూల్ భారీ పరిశ్రమల యూనిట్లు) ఉక్కుమినహా ఇతర ముడి సరుకులు, యంత్రపరికరాలు, విడిభాగాలు మొదలైనవాటి దిగుమతి కొరకు 8 ప్రతులుగా దరఖాస్తులు వాసి 1961 జూన్ 15-వ తేదీవరకు సందర్భాన్నిబట్టి పరిశ్రమలు, వాణిజ్య శాఖల అసిస్టెంటు డైరెక్టరుకు గానీ లేదా కమ్యూనిటీ ప్రాజెక్టు ఆఫీసరు (పరిశ్రమల)కు గానీ లేదా పారిశ్రామిక ఎస్టేటు ఇంజనీరుకుగాని దాఖలు చేయాలి. దరఖాస్తుయొక్క ఒక ప్రతిని రెజిస్టరీ రశీదు, ఆదాయపు పన్ను వెరిఫికేషను సర్టిఫికెటులతో జతపరిచి పోస్టు లైసెన్సింగ్ అధికారికి 1961 జూన్ 15 వ తేదీలోగా దాఖలు చేయాలి.

ఇనుము, ఉక్కు, చీనా రేకుల దిగుమతి కొరకు పెట్టుకునే దరఖాస్తులను కూడా మూడు ప్రతులుగా వాసి సందర్భాన్నిబట్టి పరిశ్రమలు, వాణిజ్య శాఖ అసిస్టెంటు డైరెక్టరుకుగానీ, కమ్యూనిటీ ప్రాజెక్టు ఆఫీసరు (పరిశ్రమల)కుగానీ పారిశ్రామిక ఎస్టేటు ఇంజనీరుకుగాని దాఖలుచేయాలి. దరఖాస్తుయొక్క ప్రతిని రెజిస్టరీ రశీదు, ఆదాయపు పన్ను వెరిఫికేషను సర్టిఫికెట్లతో జోడించి మద్రాసులోని ఉక్కు, ఇనుము సరుకుల అసిస్టెంటు కంట్రోలరుకు 1961 జూన్ 1వ తేదీలోపుగా దాఖలుచేయాలి. నిర్ణీత గడువు తరువాత వచ్చే దరఖాస్తులను పరిశీలించరు.

గుజరాత్ రాజభవన్‌లో "టాగూర్ మందిరం"

అహ్మదాబాదు, ఏప్రిల్ 30

ప్రస్తుత రాజభవన్‌లో 85 సంవత్సరాల క్రితం మహాకవి రవీంద్రనాథ టాగూరు రెండో అంతస్తులోని ఒక గదిలో నివసించారు. ఆయన అన్న అహ్మదాబాదులో ప్రభుత్వాధికారిగా ఉన్నప్పుడు టాగూర్ ఆయనతో పాటు ఉంటూ ఆ గదిలో ఉన్నారు. ఆయన రచనల్లో యీ నివాసాన్ని గురించి ప్రస్తావనలున్నాయి. ఇప్పుడా గదిని శాంతినికేతన పద్ధతిలో అలంకరించి టాగూర్ చిత్రాన్ని గ్రంథాలను ఉంచి "టాగూర్ మందిర్"గా అంకితం చేస్తారు. ప్రజలు దర్శించే ఏర్పాటు కూడా ఉంటుంది.

నిన్న యీ విషయాన్ని గుజరాత్ గవర్నర్ మోహిదీనవాజ్‌జంగ్ వెల్లడించారు.

నగరంలోమరో దొంగ అరెస్టు

సుల్తాన్ బజార్ పోలీసులచే

హైద్రాబాదు, ఏప్రిల్ 30

ఇళ్ళతాళాలు పగులగొట్టి సొత్తును దోచుకొన్న నేరానికి 12వ్యాయములకుపైగా గతంలో శిక్షలు అనుభవించిన లతీఫుద్దీన్ అనే 24 యేండ్ల యువకుని సుల్తాన్‌బజార్ పోలీసు సిబ్బంది అరెస్టుచేసింది. అతని వద్ద అందిన సమాచారాన్నిబట్టి వెయ్యి రూపాయలు విలువగల దొంగసొత్తును కూడ స్వాధీనం చేసుకోవటం జరిగింది.

లతీఫుద్దీన్ పెద్దకుటుంబానికి చెందిన వ్యక్తిఅని చదువు సంధ్యలకు స్వస్తి చెప్పి యిలాంటి దొంగతనాలు చేయడానికి అలవాటు పడ్డాడని తెలుస్తున్నది.

ఆశ్చర్యకరమైన మినహాయింపు

ఉస్మానియా ఆసుపత్రి, సరోజినీదేవి ఆసుపత్రి

లేక

ఇతర కంటిపరీక్ష డాక్టర్లుఎన్నిక చేసిన కంటిఅద్దముల నెంబర్ల ప్రకారము ఏ డాక్టరైన ఒప్పుకొను హామీయుక్తం ఇతర చోట్ల కన్న నచ్చుధరలపై మీ కంటి అద్దములను తయారు చేయించుకొనండి.

ఇతరులు చూపించిన లేక చెప్పిన అడ్రసుపైననే కాక మీకు మంచి అనిపించిన (బుద్ధిమంతునకు సంజ్ఞచాలును) చోటనే మీ కంటి అద్దములు చేయించుకొనండి.

మేనేజర్ పోరూం. శాస్థానా డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్ (ప్రత్యేక నేత్రపరీక్షా నిపుణుడు.)

జనతా ఆప్టీషియన్

నిజాంపాహిరోడ్.

ఫోన్ నెం 5141, హైద్రాబాద్.

10 వ సంయుక్త వారము!

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి

భార్యాభర్తలు

నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతం, గిరిజ, గుమ్మడి, పద్మనాభం.

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్ శ్రీనివాస్ వరంగల్.

నేడు 2 ఆటలు: 6-00, 9-30.

—నవయుగ.

అల్జీరియా సమస్య

విప్లవానికి పూర్వపు సమాచారం

ప్రభుత్వానికేదీ అందలేదని ఫ్రెంచి అల్జీరియా వ్యవహారాల మంత్రి ప్రకటన

అల్జియర్స్, ఏప్రిల్ 30

గత శనివారంనుండి అల్జీరియాలో తలెత్తిన సైనిక విప్లవ విషయమై ఫ్రెంచి ప్రభుత్వమునకు నమ్మదగిన సమాచారము ముందేదీఅందలేదని నిన్న ఫ్రెంచి అల్జీరియా వ్యవహారాల మంత్రి ఎమ్ లూయిస్ జోక్సె ప్రకటించారు.

గత మంగళవారం విప్లవం అణచబడిన తర్వాత పారిపోయిన జనరల్‌లను, కర్నల్‌లను కనుగొనుటకు ఫ్రెంచి అధికారులు అవసరమైన చర్యలన్నీ తీసుకొనుచున్నారని ఆయన తెలిపాడు. విప్లవకారణంగా 140 సివిలియన్ అధికారులను వారి విధుల నుండి తొలగించుకు, 160 మందిని అరెస్టుచేయుటకు నిర్ణయమైందని ఈ సంఖ్య అల్జియర్స్, దాని పరిసరాలది మాత్రమేనని జోక్సె తెలిపాడు.

ఒరాన్‌ను దర్శించి తిరిగివచ్చిన తర్వాత విప్లవకారుల విషయంచేట్టిన జోక్సె విప్లవవిషయమై ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పైవిధంగా తెలిపాడు.

విప్లవమును విదేశీయులు ప్రోత్సహించారో లేక యితరశ్రానే అదిచెలరేగిందో తనకేమీ తెలియదని ఆయన అన్నాడు.

నిషేధింపబడిన మూడు అల్జీరియా వార్తా పత్రికల విషయము 48గంటల్లో పరిశీలింపబడునని ఆయన చెప్పాడు.

చేనేత సహకార సంస్థల కొత్త పథకం

రాష్ట్ర ప్రభుత్వామోదం

హైద్రాబాదు, ఏప్రిల్ 30

ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని చేనేత సహకార సంస్థలను పునర్వ్యవస్థీకరించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. జి. ఓ. విడుదల శాగానే యిది అమలులోకి వస్తుంది. చేనేతశాఖ డైరెక్టర్ ఆయన కార్యాలయపు ప్రత్యేకోద్యోగి దీనినిరూపొందించారు. దీనిని అమలుపర్చటం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి యేటా అదనముగా 5లక్షల రూపాయలు వెచ్చించవలసివస్తుంది. ఒక అకౌంటు ఆఫీసరు, ముగ్గురు చేనేత డివ్యూటీ రిజిస్ట్రార్లు ఒకడివ్యూటీ కలెక్టరు యీపని చూడటానికి నియోగించబడతారు. నూలు బట్టల సాంకేతిక నిపుణుని, మరో ఉన్నివస్త్రాలసాంకేతికప్రవీణుని నియమించటం జరుగుతుంది. ఈ డైరెక్టర్ కార్యాలయంలో పథక నిర్వహణకు అదనపు సిబ్బంది కూడా నియమించబడుతుంది. జిల్లా స్థాయిలోసాగే పరిపాలననిర్వహణలో 12మంది డివ్యూటీ చేనేత రిజిస్ట్రార్లు నియమించబడతారు. 10నుంచి 12వేల వరకు మగ్గాలుండే ప్రతిజిల్లాకు ఒక చేనేత రిజిస్ట్రార్, అంతకు తక్కువ వున్న కాపు లందు సహకార సంఘాల డివ్యూటీ రిజిస్ట్రార్ గానిప్రక్కజిల్లాలకు చెందిన డివ్యూటీ చేనేత రిజిస్ట్రార్లుగాని అధిపత్యం వహిస్తారు. జిల్లా పాలనలో కూడ కోఆపరేటివ్ సంస్థలలో చేరని మగ్గాల విషయంలో స్వతంత్రంగానే వ్యవహరిస్తారు.

చేనేత పరిశ్రమ ప్రగతిని యెప్పటికప్పుడు పరిశీలించుటకు సూపర్వైజర్లు, చిన్న తరగతి ఉద్యోగులు నియమించబడతారు.

రాష్ట్రంలో 4.5 లక్షల మగ్గాలు వున్నవి వీనిలో 2.6 లక్షలు సహకార సంస్థలలో నమోదైనవి. 6 లక్షల రూపాయలు కిమ్మతుచేయు చేనేత వస్త్రం యిక్కడ ఉత్పత్తి అవుతున్నది.

రాష్ట్రంలోని ఉభయ(తెలంగాణా, ఆంధ్ర) ప్రాంతాలకు చెందిన చేనేత సహకార సంస్థల కేంద్ర బ్యాంకులను విలీనీకరణ మొనర్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలుస్తున్నది. రాష్ట్ర చేనేత పలహా సంఘం వచ్చే నెలలో సమావేశమైనపుడు యీ విషయాన్ని పరిశీలించే నిర్ణయాలు తీసుకొంటుందని తెలుస్తున్నది.

చేనేత పరిశ్రమ బోర్డులో

ఆంధ్ర ప్రతినిధులు

ఇటీవల 28 సభ్యులతో పునర్నిర్మించబడ్డ అఖిలభారత చేనేత పరిశ్రమ బోర్డులో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించుటకు యీ క్రిందివారు సభ్యులుగా నియమితులైనారు:

శ్రీయుతులు యం సోమప్ప (ఆలిండియా ఫాబ్రిక్స్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు) కానిన బసవరాజు (ఆంధ్ర రాష్ట్ర చేనేత సహకార సంఘం అధ్యక్షులు) విఠల్ రావ్ పావర్ (హైద్రాబాదు చేనేత పారిశ్రామికుల కేంద్ర సహకార సంస్థ అధ్యక్షులు) దర్గా దుర్గయ్య, (హైద్రాబాదు ఉన్ని పారిశ్రామికుల కేంద్ర సహకార సంస్థ అధ్యక్షులు చేనేత శాఖ డైరెక్టరు హైద్రాబాదు తరపున బోర్డులో సభ్యులుగా నియమితులైనారు.

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయ సిండికేటు సభ్యులుగా శ్రీ సీతారామయ్య ఎన్నిక

హైద్రాబాద్, ఏప్రిల్ 30

మదనపల్లి బి. టి. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి. సీతారామయ్య శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాయ సిండికేట్ సభ్యులుగా ఎన్నికైనారు. వీరు సిండికేట్ తిరిగి పునర్నిర్మింపబడు వరకు సభ్యులుగా నుంటారు.

రిజర్వుబ్యాంకు అడ్‌హాక్ కమిటి సభ్యులుగా శ్రీ గోపాల్ రావు ఎంపిక

హైద్రాబాద్, ఏప్రిల్ 30

ఆంధ్రప్రదేశ్ చేనేత పరిశ్రమకై రెక్టరు శ్రీయు.వి. గోపాల్ రావు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా రిగురు సభ్యుల అడ్‌హాక్ కమిటి "వీవర్స్ టైవాన్స్"నకు ఒక సభ్యునిగా ఎంపిక చేయబడ్డారు. ఈ కమిటీలో సభ్యత్వం కలిగిన దక్షిణరాష్ట్రము ఆంధ్రప్రదేశ్ ఒక్కటే.

శ్రమ, శాంతుల పర్వదినం 'మేడే'

మే మొదటితేది ఒక మహా పర్వదినం. ప్రపంచపరివ్యాప్తంగా శ్రామికప్రజలుయీఉత్సవాన్ని జరుపుకొంటారు.

శ్రమప్రజలను సమైక్యపరుస్తుంది. ఎనిమిదిగంటల పని దినం కోసం, మెరుగువేతనాలకోసం చికాగో కార్మికులు 1886 మే ఒకటవతేదిన ప్రదర్శనజరిపినప్పుడు జరిగిన విషాద సంఘటనల సందర్భంగా యీ మే దినోత్సవం జరుపబడుతున్నది. అరోజున కార్మికులపై తుపాకీగుండ్లవర్షం కురిపించబడింది అమెరికన్ కార్మికుల రక్తం చిందిన ఆరోజు నేటికీ అన్యాయానికి వ్యతిరేకంగా, సాంఘికాభ్యుదయంకోసం జరిగే పోరాటానికి ఒక చిహ్నంగా నిలిచిపోయింది.

ఇది సాధారణమైన ఉత్సవదినం కాదు. శ్రామికప్రజలు తమశక్తిసామర్థ్యాలను గురించి, మానవాళికి యెదురవుతున్న సమస్యల పరిష్కారంకోసం పోరాడేందుకు తాము సంఘటితం కావడానికి సంబంధించిన విషయాలను గురించి సమీక్షించుకొనే గంభీర సమయమిది

శ్రమ, అభ్యుదయాలు ఒకదానినుండి మరొకటి విడదీయరాని విషయాలు. ఎందువల్లనంటే అభ్యుదయమన్నది అనేకతరాలు జరిపిన కృషి ఫలితమే అందువల్ల సామాన్యప్రజల ప్రయోజనాలు యెప్పుడూ చారిత్రక పరిణామాలకుఅనుగుణంగా ఉంటాయి అదేకారణంవల్లనే మే మొదటితేది అభ్యుదయోత్సవంగా ఉంటున్నది. ఈశతాబ్దం నాల్గవదశకంలో అభివృద్ధి నిరోధకుల కారినుండి ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలన్న నినాదాలతో మేదినోత్సవం జరుపబడుతూ వచ్చింది. ఐదవదశకంలో సమస్త అభ్యుదయశక్తులూ ఫాసిజంకు వ్యతిరేకంగా పోరాడాలన్న నినాదాలతో మే దినోత్సవం జరుగుతూవచ్చింది. ఆరవదశకంలో శాంతికోసం, వలసపెత్తందారీ విధానం నిర్మూలనకోసం పోరాడాలన్నవి ప్రధాననినాదాలుగా ఉంటూవచ్చాయి.

నేటి అతిముఖ్యమైన సమస్య

నేడు మహాభయంకరమైన అణుయుద్ధ ప్రమాదం ప్రపంచానికి యెదురవుతున్నది. ఈ అణుయుద్ధానికి వ్యతిరేకంగా పోరాడటంకంటే నేడు మహోదాత్తము ముఖ్యమఅయిన విషయం మరొకటిలేదు. అందువల్లనే యిప్పుడు మేదినోత్సవం శాంతిపరిరక్షణకోసం సమస్త శ్రామికప్రజలను సమీకరించేదినంగా ఉంటున్నది.

శ్రమ, శాంతులు అప్పటెల్లెళ్ళు శాంతిపరిస్థితులలోనే కృషి పెంపొందగలుగుతుంది. ఇందుకు భిన్నంగా యుద్ధాలు మానవుడు సృష్టించిన విలువలన్నింటినీ నాశనంచేసివేస్తాయి. అంతేకాదు విలువలన్నిటిలోకి మించిన విలువయినమానవుడ్నీ యీయుద్ధాలు హతమార్చివేస్తాయి.

శ్రామికప్రజలు యెల్లప్పుడూ యుద్ధాలకు వ్యతిరేకంగా పోరాడుతూ ఉన్నారు. కాని యిలాంటి పోరాటం జరుపవలసిన అవశ్యకత యేమాడూలేనంతగాయీనాడుఉన్నది ఎందువల్లనంటే యీనాడు అణుబాంబులు, బాలిస్టిక్ రాకెట్లు శిరసంపదలతో కులతూగుతూఉండేదశగాలను గ్రామాలనుకూడా రేడియోధార్మిక ప్రభావితమైన యెడారులుగా మార్చివేయగలవు.

నిజానికి అణుయుద్ధం యుద్ధరంగాల్లో జరిగేయుద్ధంకాదు. సైనికులు, మామూలుప్రజలు అనేవిచక్షణలేకుండా అందర్నీ యీయుద్ధం హతమార్చివేస్తుంది.

యుద్ధాలవల్ల యింతటిఅనర్థకం వాటిల్లనున్నా, బాటప్రమాదం సమాజజీవితంలోంచి యింకాపూర్తిగా తొలగిపోలేదు. ప్రపంచాన్ని రెండు మహాసంగ్రామాలలో ముంచివేసిన సామ్రాజ్యవాదం ఇంకా అలానే ఉన్నది.

సామ్రాజ్యవాదులు శాంతికి తిరిగి విఘాతం కల్పిస్తున్నారు. వారు అంతర్జాతీయ ఉద్రిక్తతను తీవ్రంచేస్తూ, అయుధోత్పత్తిని పెంపొందిస్తున్నారు. ప్రపంచ మహాసంగ్రామానికి ముందు అమెరికాలో సైనిక అవసరాలకు తలసరికి 35 డాలర్ల చొప్పున ఖర్చవుతూఉండేది. నేడది 250 డాలర్లకు పెరిగింది.

శాంతిని పరిరక్షించి తీరాలి

కాని, శాంతి అన్నది దానంతట అదే రాదు. దానికోసం కృషి చేయవలసి ఉంటుంది

శాంతిని పరిరక్షించే బ్రహ్మాండమైన బాధ్యత నేటి సమాజంలో సుసంఘటితమైన శ్రామికవర్గంపైన ఉన్నది. కార్మికవర్గం ఏకమైనవాడు ఇక దానికి తిరుగు అనేది ఉండబోదని చరిత్ర రుజువు చేస్తున్నది. కార్మిక వరంలో ఐక్యతతేని రోజులో యు

రిల్లిశేయటంలో విజయవంతులవుతూ వచ్చారు. ఈ శతాబ్దం నాల్గవ దశకంలో జర్మన్ కార్మిక వర్గోద్యమములో చీలికలు వచ్చినప్పుడు యిలానే జరిగింది. కార్మికవర్గంలో చీలికలు వచ్చిన ఫలితంగా ఫాసిజం తలెత్తి, శ్రామిక వర్గం ప్రతిఘటనను అణిచివేసింది. దేశ ఆర్థిక వ్యవస్థను సైనికీకృతం చేసి, మానవజాతి చరిత్రలోకెల్లా అతి భయంకరమైన యుద్ధాన్ని ప్రజ్వలింపజేసింది.

కాబట్టి శ్రామిక ప్రజలు తమ మధ్య ఉండే స్వల్ప విభేదాలను విస్మరించి అధియుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా సంఘటితం కావాలి.

శాంతి, ప్రజాస్వామ్యం సాంఘికాభ్యుదయాలకోసం జరిగే కృషిలో నేడు ప్రపంచ ప్రజలు సమైక్యమవుతున్నారు. ప్రపంచంలోని వివిధ ప్రజల భవిష్యత్తులకు అవినాభావమైన సంబంధం ఉన్నదని సమస్త ప్రజలకూ నేడు మరింత ఎక్కువగా వ్యక్తమవుతున్నది.

"సమస్త దేశాల కార్మికులారా, యేకం కండి!" అన్న నినాదం నేడు మరింత యెక్కువగా ప్రతిధ్వనిస్తున్నది.

ప్రజల ఐక్యత ఆవశ్యకత మునుపెన్నడూ లేనంతగా యిప్పుడున్నది. శాంతి, ప్రజాస్వామ్యాల పరిరక్షణకోసం సాంఘికాభ్యున్నతికోసం యీ ఐక్యత యెంతయినా అవసరం.

--ఇ మర్కోవ్

సర్వేయర్లుగా శిక్షణ పొందినవారి ఇక్కట్లు

సర్వేయర్ల ప్రతినిధి వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 30

మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులైన యువకులు వరంగల్‌లోని గవర్నమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూటులో 2 యేండ్లపాటు సర్వేయర్లుగా శిక్షణ పొందారు. ప్రభుత్వమువారి అర్హతలను గుర్తించి ఉద్యోగాలను కల్పించలేదని తెలుస్తున్నది.

ఈవిధముగా సర్వేయర్లుగా తర్ఫీదు పొందిన యువకులకు శాశ్వతాలిక మేస్త్రీ ఉద్యోగాలు చూపబడుతున్నాయని అవి తాము పొందిన శిక్షణకు తగినవి కావని నిన్న యిక్కడ సర్వేయర్ల ప్రతినిధి తెలిపారు. ప్రభుత్వాధికారులు శిక్షణ పొందిన సర్వేయర్ల అర్హతలను, స్థాయిని గురిస్తూ వీరికి పనికల్పించేశాఖలకు యెలాంటి సర్కులర్ జారీచేయలేదని దానివల్ల యీశాఖలో శిక్షణ పొందిన వారి స్థితి అధ్వాన్నముగా తయారైనదని ఆయన వివరించారు.

ఈ సందర్భములో సర్వేయర్ల ప్రతినిధులు సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరును కలుసుకొని తమ సమస్యలను తెలుపుతూ మెమొరాండము అందచేసినట్లున్నా దానికళ్ళను ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఇవ్వటము జరిగిందనిన సర్వేయర్ల ప్రతినిధి చెప్పారు.

గ్రామాధికార్ల సత్యాగ్రహ నిర్ణయం

నెల్లూరు, ఏప్రిల్ 30

నెల్లూరు ఆత్మకూరు రాయపూరు తాలూకాలకు చెందిన 200 మంది గ్రామాధికార్లు తమ కోర్కెల సాధనకు రేపటిమండి సత్యాగ్రహాన్ని చేయ నిర్ణయించుకున్నారు. నేడు వీరి సమావేశానికి ఎ. సంజీవరెడ్డి ఎం. ఎల్. ఎ. అధ్యక్షత వహించారు.

పోలీస్ కస్టడీలో ఒకని మృతి

ముగ్గురు సబ్‌ఇన్‌స్పెక్టర్లు, ముగ్గురు పోలీసుల సస్పెన్షన్

వరంగల్, ఏప్రిల్ 30

ఒక క్రిమినల్ కేసులో కూపీ తీయడానికి ముగ్గురు అనుమానితులను పోలీసులు నిర్బంధంలోకి తీసుకొని వారిలో ఒకని మరణానికి కారణమయినందున ముగ్గురు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు, ముగ్గురు పోలీస్ కానిస్టేబుల్స్ అరెస్టు చేయబడి సస్పెన్షన్‌లో ఉంచబడినారు. ఈ కేసు విచారణ జరుగుతున్నది. ఈ సబ్‌ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుల్స్ మచ్చెవాడ పోలీస్ స్టేషన్‌కు చెందినవారు.

లావోస్‌కు సైనిక పర్యవేక్షకులు

పాథెట్ లావో రేడియో హెచ్చరిక

పెకింగ్, ఏప్రిల్ 30

లావోస్‌లో యుద్ధవిరమణను పర్యవేక్షించుటకు న్యూఢిల్లీలో అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ సమావేశమైనపెంటనే సైనిక పర్యవేక్షకులను



టాగూర్ శత జయంత్యుత్సవ సందర్భంగా ఈనెల 7వ తేదీన జారీ చేయబడుతున్న పోస్టల్ స్టాంపు చిత్రం.

టాగూర్, మోతీలాల్ నెహ్రూ జీవితకథలు

ఉత్తమ పుస్తకాలకు వెయ్యేసి రూపాయల బహుమతులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

కవి రవీంద్రనాథ్ టాగూర్, శ్రీ మోతీలాల్ నెహ్రూల శత జయంత్యుత్సవాల సందర్భంగా, వారిద్దరి జీవితకథలను రచించిన ఉత్తమ పుస్తకాలకు సాంస్కృతిక పుస్తకాల మూడవపోటీలో వెయ్యేసి రూపాయల విలువయిన మరో రె